RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 341 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com
బుధవారం 03, మే 2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## యాదాద్రిలో నారసింహ జయంతి

- వైభవంగా ప్రారంభమైన ఉత్సవాలు

యాదగిరిగుట్ట,మే2,(ప్రజా మంటలు) : యాదగిరి గుట్టలో లక్ష్మీనరసింహ స్వామి జయంత్యుత్సవాలు అంగరంగ వైభవంగా వేదోక్తంగా ప్రారంభమయ్యాయి. మంగళ వారం ఉదయం 9.30 గంటలకు స్వస్తివాచనం, విష్వక్సేన పూజ, పుణ్యా హవచనంతో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు. యాదగిరిగుట్టలో మిగతా... 5లో



## ఈ-కామర్స్‌లో దూసుకుపోతున్నాం

- ఐటీలో మన విధానాలు దేశం అనుసరిస్తోంది
- ఫ్లిప్‌కార్ట్ ఫుల్ ఫిల్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన కెటిఆర్




హైదరాబాద్,మే2,(ప్రజా మంటలు) : ఈ కామర్స్ రంగం వేగంగా దూసుకుపోతోందని మంత్రి కెటిఆర్ చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏం చేస్తే దేశం అదే ఫాలో అవుతుందన్నారు. ఐటి రంగంలో ముందున్నా మనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. దేశానికి తెలంగాణను రోల్ మోడల్‌గా మారుద్దాం అని కేటీఆర్ మిగతా... 2లో





# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం..

- అకాల వర్షాలపై సిఎం కెసిఆర్ సమీక్ష
- పంటనష్టంపై వివరాలపై ఆరా
- నివేదిక తెప్పించాలని సిఎస్‌కు ఆదేశం
- అధికారులతో సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష

హైదరాబాద్,మే2,(ప్రజా మంటలు) : అకాలంగా కురుస్తున్న వర్షాల వల్ల చేతికొచ్చిన వరిపంట తడిసిపోతున్న నేపథ్యంలో రైతన్నలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని కూడా గింజలేకుంటా సేకరిస్తామని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు తెలంగాణ రైతు కుటుంబాలకు భరోసానిచ్చారు. మామూలు వరిధాన్యానికి చెల్లించిన ధరనే తడిసిన ధాన్యానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని సీఎం స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని కాపాడుతూ రైతుల కష్టాల్లో భాగస్వామ్యం పంచుకోవడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు. గతానికి భిన్నంగా అకాల వానలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న నేపథ్యంలో భవిష్యత్తులో యాసంగి వరి కోతలు మార్చి నెలలోపే జరిగే విధంగా ఎటువంటి విధానాలను అవలంబించాలో అధ్యయనం చేయాలని, ఈ దిశగా రాష్ట్ర రైతాంగాన్ని చైతన్యం మిగతా... 2లో

## గీతన్నలకు శుభవార్త

- కల్లుగీతకార్మికులకు జీవితబీమా
- ప్రమాదవశాత్తు మరణిస్తే 5లక్షల పరిహారం
- విధివిధానాలు ఖరారు చేయాలని ఆదేశాలు
- మంత్రులతో సమీక్షించిన సిఎం కెసిఆర్

5లో



## ఢిల్లీలో బిఆర్ఎస్ భవనం పూర్తి

- 4న ప్రారంభించనున్న సిఎం కెసిఆర్

హైదరాబాద్,మే2,(ప్రజా మంటలు) : ఢిల్లీలోని వసంత్ విహార్‌లో నిర్మిస్తున్న బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 4వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం లేదా బుధవారం ఉదయం సిఎం కెసిఆర్ ఢిల్లీకి వెళ్లనున్నారు. గతేడాది వసంత్ విహార్‌లో బిఆర్ఎస్ ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణానికి కేసీఆర్ మిగతా... 2లో



## తీహార్ జైల్లో గ్యాంగ్ వార్

### గ్యాంగ్‌స్టర్ టిల్లు తజ్‌పూరియా మృతి

న్యూఢిల్లీ,మే2,(ప్రజా మంటలు) : ఢిల్లీలోని రోహిణి కోర్టు కాల్పుల ఘటన ప్రధాన సూత్రధారి, గ్యాంగ్‌స్టర్ టిల్లు తజ్‌పూరియా మృతి చెందాడు. మిగతా... 2లో

## ఉద్యోగుల జీవితాలతో చెలగాటం

- కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుపై మౌనం
- ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోని వైనం

న్యూఢిల్లీ,మే2,(ప్రజా మంటలు) : కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్) రద్దు కోరుతూ ప్రభుత్వోద్యోగులు ఉద్యమం దేశవ్యాప్తంగా ఆందోళనచేస్తున్నా పట్టించుకోని మొద్దు నిద్రలో ప్రభుత్వాలు ఉన్నాయి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఈ సమస్యకు పరిష్కారం కనుగొని ఉంటే బాగుండేది. ఇందులో టీచర్లు కూడా ఉన్నారు. దేశానికి దిశానిర్దేశం చేస్తున్న టీచర్లకు మన్నశ్శాంతి లేకుండా పాఠాలు చెప్పడం సాధ్యమా అన్నది ఆలోచన చేయాలి. 2004 జనవరి 1 నుంచి నూతన పెన్షన్ పథకం పేరుతో సిపిఎస్‌ను అమల్లోకి తెచ్చింది. అనంతరం యుపిఎ-1 సర్కారు పిఎఫ్ఆర్‌డిఎకి చట్టబద్ధత కల్పించారు. ప్రజాప్రతినిధులకు పెన్షన్లు, సౌకర్యాలు కల్పించుకుంటున్న దశలో ఉద్యోగలు పట్ల నిర్దయగా వ్యవహరించడం ఎంతవరకు సమంజమో ఆలోచన చేయడం లేదు. సిపిఎస్ రద్దు కోరుతూ అఖిల భారత స్థాయిలో ఇప్పటికే తీవ్రస్థాయి లో సమ్మెలు జరిగాయి. సిపిఎస్ పరిధిలో దేశ వ్యాప్తంగా 56 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. రాష్ట్ర స్థాయిలో ఐక్య ఉద్యమాలు జోరందుకున్నాయి. వివిధ స్థాయిల్లో ధర్నాలు, సదస్సులు, చలో అసెంబ్లీ తదితర రూపాల్లో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాలు తమ భవిష్యత్తుపై ప్రభుత్వాన్ని నిలదీస్తు న్నాయి. ఉద్యోగులు రిటైరయ్యాక గౌరవ ప్రదంగా కనీస జీవనం సాగించడానికి ప్రభుత్వాలు పూచీ పడటం కనీస ధర్మం. సుప్రీం కోర్టు సైతం అదే చెప్పింది. పెన్షన్ అనేది సామాజిక భద్రతాంశం. ఖజానాకు భారం అన్న పేరుతో దాన్ని ప్రభుత్వాలు వదిలించు కోవాలను కోవడం సరికాదు. ఉద్యోగుల ఆందోళనల ఫలితంగా కేంద్రం గ్రాట్యుటి మిగతా... 2లో






## పవార్ రాజీనామా..!

- శరద్ పవార్ సంచలన నిర్ణయం
- ఎన్సీపీ అధ్యక్ష పదవికి రాజీనామా
- ప్రజా జీవితం నుంచి తప్పుకోవడం లేదని ప్రకటన
- రాజీనామా యోచన రమించుకోవాలని పార్టీ నేతల డిమాండ్

ముంబై,మే2,(ప్రజా మంటలు) : ఎన్సీపీ అధినేత శరద్ పవార్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన నిర్ణయాన్ని పార్టీ నేతలకు వెల్లడించారు. మహారాష్ట్రతోపాటు, మిగతా... 2లో

## గాంధీ మనవడు అరుణ్ గాంధీ మృతి

ముంబై,మే2,(ప్రజా మంటలు) : జాతిపిత మహాత్మా గాంధీ మనవడు అరుణ్ గాంధీ తుదిశ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో కన్నుమూశారు. ఈ విషయాన్ని అరుణ్ గాంధీ కుమారుడు తుషార్ గాంధీ వెల్లడించారు. 89 ఏళ్ల అరుణ్ గాంధీ .. ఏప్రిల్ 14, 1934న దర్బన్‌లో మహాత్మాగాంధీ కొడుకైన మణిలాల్ గాంధీ, సుశీలా మష్రువాలా దంపతులకు జన్మించారు. రచయితగా, సామాజిక కార్యకర్తగా పేరు తెచ్చుకున్నారు. అరుణ్ గాంధీ కార్యకర్తగా తన తాత అడుగుజాడల్లో నడిచారు. ఆయన అంత్యక్రియలు కొల్హాపూర్‌లో జరగనున్నాయి.



## కర్నాటక కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

- ఉచిత విద్యుత్, ఉచిత రవాణా, నిరుద్యోగ భృతి
- బజరంగ్‌దళ్ ను నిషేధిస్తామని ప్రకటన

బెంగళూరు,మే2,(ప్రజా మంటలు) : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేసింది. మేనిఫెస్టోలో హామీల వర్షం కురిపించింది. తాము ప్రభుత్వంలోకి వస్తే.. ఉచిత విద్యుత్, ఉచిత రవాణా, నిరుద్యోగ భృతి వంటివి ఇస్తామని ప్రకటించింది. మిగతా... 2లో



## ప్రజానాడి




## రైతులను ఆదుకుంటాం..

- నష్టపోయిన పంటలను పరిశీలించిన కెటిఆర్
- రైతులకు అండగా ఉంటామని హామీ
- ఎకరాకు పదివేల పరిహారం చెల్లిస్తామని వెల్లడి
- కర్నాటక ఎన్నికల హామీలపై మండిపడ్డ మంత్రి

రాజన్న సిరిసిల్ల,మే2,(ప్రజా మంటలు) : పంటనష్టపోయిన రైతులు ఆందోళన చెందొద్దని, ప్రభుత్వం అండగా ఉందని, వారిని ఆదుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు భరోసా ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గోపాలపల్లిలో క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి.. రైతులను ఓదార్చారు. అధైర్యపడొద్దని, కేసీఆర్‌పై నమ్మకం ఉంచాలన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు భరోసానిచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అకాల వర్షాలకు రైతులు నష్టపోయారన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ స్వయంగా పంటలను పరిశీలించి, రైతులకు భరోసాను ఇచ్చారన్నారు. వడగళ్ల వానలు రైతుల నోట్లో మన్నుకొట్టాయని, పుష్కలంగా నీరుండడంతో సమృద్ధిగా పంట చేతికివచ్చిందన్నారు. బీఆర్ఎస్ అంటేనే భారత మిగతా... 2లో



## రాహుల్‌కు దక్కని ఊరట

- గుజరాత్ హైకోర్టులో రాహుల్‌కు దక్కని ఊరట
- శిక్షపై స్టే విధింపునకు నో చెప్పిన హైకోర్టు

అహ్మదాబాద్,మే2,(ప్రజా మంటలు) : పరువు నష్టం కేసులో గుజరాత్ హైకోర్టును ఆశ్రయించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఊరట లభించలేదు. ఆయన జైలు శిక్షపై మధ్యంతర స్టే విధించేందుకు కోర్టు నిరాకరించింది. అలాగే జూన్ నాలుగు తర్వాతే ఆయన పిటిషన్‌పై ఉత్తర్వులు ఇస్తామని చెప్పింది. దీంతో పరువునష్టం కేసులో హైకోర్టు ఆర్డర్ వచ్చే వరకు తన శిక్షపై స్టే విధింపు కోసం రాహుల్ గాంధీ చేసిన ప్రయత్నం ఫలించలేదు. 'దొంగలందరికీ మోడీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో..?' అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ గాంధీ కామెంట్స్ చేశారు. దీనిపై గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ... సూరత్ కోర్టులో పరువునష్టం దావా వేయడంతో కేసు విచారణ ప్రారంభమైంది. దీనిపై విచారణ చేపట్టిన ట్రయల్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించింది. దీనిపై కోర్టులో సవాల్ చేసేందుకు వీలుగా మిగతా... 5లో



## తడిసిన ధాన్యాన్ని
# కొనుగోలు చేస్తాం..

**మొదటిపేజీ తరువాయి..**
చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం వ్యవసాయ శాఖను ఆదేశించారు. కాగా... అకాల వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో వరికోతలను మరో మూడు నాలుగు రోజులు వాయిదా వేసుకోవడం మంచిదని రైతులకు సీఎం సూచించారు.

ఈరోజు డా.బిఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోల్లు జరుగుతున్న తీరు, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో తడిసిన వరిధాన్యం సేకరణ, భవిష్యత్తులో యాసంగి వరి ముందస్తుగా కోతలకు వచ్చేలా చర్యలు, ఇందుకు వ్యవసాయశాఖ అనుసరించాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై సీఎం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.... "తెలంగాణ వ్యవసాయ అభివృద్ధికి, రైతు కుటుంబాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్యాచరణ దేశానికే ఆదర్శంగా వూహించని రీతిలో సత్ఫలితాలను అందిస్తున్నది. నేడు ఎన్నో రాష్ట్రాలను అధిగమిస్తూ తెలంగాణ రైతులు వరి ధాన్యాన్ని పండిస్తున్నారు. అదే సందర్భంలో ఎంత పండిస్తే అంత పంటను గింజ లేకుంటా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కష్టాలకోర్చైనా రైతుల కల్లాలకాడికే పోయి సేకరిస్తున్నది. ఇట్లా రైతులకోసం చిత్తశుద్ధితో దృఢసంకల్పంతో కార్యాచరణ అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ దేశంలో తెలంగాణ ప్రభుత్వం మాత్రమే. ఇటువంటి పరిస్థితుల్లో ఊహించని విధంగా అకాలంగా కురుస్తున్న వడగండ్ల వానలు ఎడతెరిపిలేకుండా కొనసాగుతుండడం బాధాకరం. ప్రకృతి వైపరీత్యానికి ఎవరం ఏమీ చేయలేం. అయినా మనకేం సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహించలేదు. వడగండ్ల వానలకు దెబ్బతిన్న పంటలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి 10 వేల రూపాయలను అందిస్తూ ఇప్పటికే ఆదుకుంటున్నది. ఆర్థికంగా రాష్ట్ర ఖజానాకు ఎంత భారమైనా వెనుకంజ వేయకుండా రైతన్నలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. ఈ నేపథ్యంలో యాసంగి వరి ధాన్యం తడుస్తున్న నేపథ్యంలో రైతన్నల ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకుంటున్నది. ఆపత్కాలంలో వారి దు:ఖాన్ని, కష్టాన్ని పంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో తడిసిన వరి ధాన్యాన్ని కూడా సేకరించాలని నిర్ణయించింది. వీలయినంత త్వరగా వొక్క గింజకూడా పోకుండా వరిధాన్య సేకరణ పూర్తి చేస్తాం. రైతన్నలు ఏమాత్రం ఆందోళన చెందవద్దు" అని సీఎం స్పష్టం చేశారు.

కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే కొనసాగుతున్న యాసంగి వరిధాన్యం సేకరణ వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ధాన్యం సేకరణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నదని, కొన్ని చోట్ల అకాలవానలు కొనసాగుతుండడంతో సేకరణకు కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని అధికారులు వివరించారు. అయినా త్వరలోనే ధాన్య సేకరణ పూర్తి చేయనున్నట్టు సివిల్ సప్లైస్ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ సీఎంకు వివరించారు. కాగా... మరో మూడు నాలుగు రోజులపాటు వానలు కొనసాగనున్నాయని అధికారుల ఒదించిన వివరాల మేరకు అప్పటిదాకా వరిపంటను కోయకుండా సంయమనం పాటించడం మంచిదని, తద్వారా ధాన్యం తడవకుండా జాగ్రత్త పడాలని రైతులకు సీఎం సూచించారు.

అదే సందర్భంలో... కురుస్తున్న ఈ అకాల వానలను గుణపాఠంగా తీసుకుని భవిష్యత్తులో నష్టాలు జరగకుండా ముందస్తు అవగాహనను ఏర్పరుచుకోవాలని అటు వ్యవసాయ శాఖకు, ఇటు రైతాంగానికి సీఎం సూచించారు. అందులో భాగంగా... ప్రతి ఏటా మార్చి నెలాఖరుకల్లా యాసంగి వరికోతలు పూర్తయ్యేలా రాష్ట్ర రైతాంగం వరిని ముందస్తుగానే నాటుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. మార్చి నెల తర్వాత అకాల వానలు పడే అవకాశాలున్నందున ఆ లోపే కోతలు పూర్తి చేసుకోవడం మంచిదన్నారు. ఏప్రిల్, మే నెలలు వచ్చేదాకా వరిపంట నూర్పకుంటే ఎండలు ఎక్కువయ్యి ధాన్యంలో నూకశాతం పెరిగిపోతుందన్నారు. అటు అకాల వానల నుంచి తప్పించుకోవటం ఇటు నూకలు కాకుండా వుండాలంటే మార్చి నెలాఖరుకల్లా ఎట్టి పరిస్థితుల్లోనూ కోతకొచ్చేలా ముందస్తుగానే నాట్లు వేస్తుకోవాలని రైతాంగానికి సీఎం సూచించారు.

ఈ దిశగా మరింత శాస్త్రీయ అధ్యయనం చేసి రాష్ట్ర రైతాంగాన్ని చైతన్యపరచాలని వ్యవసాయ శాఖను సీఎం ఆదేశించారు. అదే సందర్భంలో ఫర్టిలైజర్స్ వాడే విషయంలో కూడా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు తదితర సందర్భాల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో తలెత్తే మార్పులను ఎప్పటికప్పుడు రైతాంగానికి అర్థమయ్యే రీతిలో కరపత్రాలు, పోస్టర్లు, అడ్వర్ టైజ్ మెంట్లు తదితర ప్రచార మార్గాల ద్వారా అవగాహనను, చైతన్యాన్ని కల్పించాలన్నారు. వ్యవసాయ శాఖలోని కిందిస్థాయి ఏ.ఈ.వో లను, అధికారులను ఎప్పటికప్పుడు ఈ దిశగా అప్రమత్తం చేయాలని, వారు నిరంతరం రైతులకు అందుబాటులో వుంటూ ఎప్పటికప్పుడు తగు సూచనలందించాలని, ఆ దిశగా నిరంతరం పర్యవేక్షణ చేస్తుండాలని, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావును సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మించిన రైతు వేదికలను వేదికగా చేసుకుని వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని స్పష్టం చేశారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. ఈ దిశగా పనితీరును పరిశీలించేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సీఎం ఆదేశించారు.

"తెలంగాణ వ్యవసాయం అత్యంత వేగంగా పురోగతిని సాధిస్తున్నది. ఈ స్పీడును అందుకునే దిశగా వ్యవసాయ శాఖ నిత్యం అప్రమత్తంగా వుండాలె. ఏ మాత్రం అలసత్వం వహించినా కఠిన చర్యలుంటాయి. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతూ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ విధానాలను, లక్ష్యాలను క్షుణ్ణంగా అర్థం చేసుకుంటూ మరింత డైనమిక్ గా పనిచేయాల్సిన అవసరం వ్యవసాయశాఖకు ఉన్నది." అని సీఎం స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మంత్రులు శ్రీ హరీష్ రావు, శ్రీ శ్రీనివాస్ గౌడ్, శ్రీ జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీ బాల్క సుమన్, శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్రీ రాజీవ్ శర్మ, సీఎస్ శ్రీమతి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ నర్సింగ్ రావు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీ రామకృష్ణారావు, సీఎం సెక్రటరీలు శ్రీమతి స్మితా సభర్వాల్, శ్రీ రాజశేఖర్ రెడ్డి, శ్రీ భూపాల్ రెడ్డి, వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ రఘునందన్ రావు, సివిల్ సప్లైస్ కమిషనర్ శ్రీ వి. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తీహార్ జైల్లో గ్యాంగ్ వార్

మొదటిపేజీ తరువాయి..

తీహార్ జైల్లో జరిగిన గ్యాంగ్ వార్‌లో అతను చనిపోయినట్లు అధికారులు ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన అతన్ని ఆస్పత్రికి తరలించేలోపే ప్రాణం పోయిందని వెల్లడించారు.

తీహార్ జైలులో గత రాత్రి రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ప్రత్యర్థి గ్యాంగ్ చేతిలో తజ్‌పూరియా తీవ్రంగా గాయపడ్డాడు. యోగేష్ తుండా, అతని అనుచరులు ఇనుప రాడ్లతో ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు టిల్లును ఢిల్లీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆస్పత్రికి తరలించారు. అయితే... అప్పటికే టిల్లు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఢిల్లీలో మోస్ట్ వాంటెడ్ అయిన గ్యాంగ్‌స్టర్ జితేందర్ గోగిని గతేడాది సెప్టెంబర్‌లో రోహిణి కోర్టు ప్రాంగణంలోనే కాల్చి చంపారు ఇద్దరు దుండగులు. ఈ హత్య కేసులో ప్రధాన సూత్రధారి గ్యాంగ్‌స్టర్ టిల్లు తజ్‌పూరియానే. అప్పుడు మండోలా జైలు నుంచే అతను జితేందర్ హత్యకు ప్రణాళిక వేశాడు.

అయితే.. జితేందర్‌ను కాల్చిచంపిన ఇద్దరు దుండగులు అప్పుడే పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో హతమయ్యారు. వీరిని ఉమాంగ్ యాదవ్, వినయ్‌గా పోలీసులు గుర్తించారు. దీనికి ముందు ఇంటర్‌నెట్ కాలింగ్ ద్వారా టిల్లుకు వీరిద్దరూ సమాచారం ఇచ్చినట్టు వెల్లడైంది.

## ఢిల్లీలో బిఆర్ఎస్ భవనం పూర్తి

**మొదటిపేజీ తరువాయి..**
భూమి పూజ చేశారు. గతేడాది సెప్టెంబర్ 2వ తేదీన మంత్రులు, ఎంపీల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దక్షిణాదికి చెందిన పార్టీల్లో ఢిల్లీలో కార్యాలయం ఉన్న తొలి పార్టీ తమదేనని బిఆర్ఎస్ చెబుతోంది. అంతే కాదు. దేశ రాజధానిలో 20 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ భవానాన్ని నిర్మించారు. హైదరాబాద్‌లో తెలంగాణ భవన్ ఉన్నట్టుగానే... ఢిల్లీలోనూ అదే తరహాలో తెలంగాణ భవన్‌ను కట్టారు. అయితే దీనికి ఇంకా సమయం పట్టనున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ భవన్‌ను నాలుగు అంతస్తులుగా నిర్మించనున్నారు. కాన్ఫరెన్స్ హాల్, లైబ్రరీ, ఆడియో విజువల్ థియేటర్ ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జాతీయ స్థాయిలో ప్రచారం చేసేందుకు ఈ తెలంగాణ భవన్‌ను వినియోగించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ చూస్తోంది. సోమవారం సాయంత్రమే మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ దిల్లీకి పయనమయ్యారు. అక్కడే ఉండి నిర్మాణ పనులను పరిశీలించారు. రాజధానిలో బీఆర్ఎస్ సొంత కార్యాలయాన్ని నిర్మించుకునే స్థాయికి చేరుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## ఈ-కామర్స్‌లో దూసుకుపోతున్నాం

**మొదటిపేజీ తరువాయి..**
పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో ఫ్లిప్‌కార్ట్ ఫుల్ ఫిల్‌మెంట్ సెంటర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వర్చువల్ విధానంలో మంగళ




వారం ఉదయం ప్రారంభించారు. బేగంపేటలోని ఐటీసీ కాకతీయలో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఐటీ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఫ్లిప్‌కార్ట్ సీఈవో కల్యాణ్‌తో పాటు పలువురు హాజరయ్యారు. సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఐటి రంగంలో సాధిస్తున్న విజయాలకు తెలంగాణ కేంద్రంగా ఉందన్నారు. సంగారెడ్డిలో ఫ్లిప్ కార్ట్ ఫుల్ ఫీల్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు ఆ యాజమాన్యానికి మంత్రి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లిప్ కార్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి కల్పన లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక బృందాలు విజయవంతంగా పని చేస్తున్నాయి. ఉపాధి కల్పనలో మహిళలకు 50 శాతం ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా కెటీఆర్ సూచించారు.

## కర్నాటక కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

**మొదటిపేజీ తరువాయి..**
నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు రెండేళ్లపాటు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, నిరుద్యోగ డిప్లొమా హోల్డర్లకు నెలకు రూ.1500 ఇస్తామని ప్రకటించింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కుటుంబానికి చెందిన ప్రతి మహిళకు నెలకు రూ.2,000.

ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని ప్రకటించింది. ఎస్సీలకు 15 శాతం నుంచి 17, ఎస్టీలకు 3 నుంచి 7, మైనారిటీ రిజర్వేషన్లు 4 పునరుద్ధరణ చేస్తామని ప్రకటించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు డికె శివకుమార్, సిద్దరామయ్యలు మేనిఫెస్టో విడుదల చేశారు. లింగాయత్‌లు, వొక్కలింగలు, ఇతర వర్గాల రిజర్వేషన్లను పెంపు... 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. బజరంగ్ దళ్, వంటి సంస్థలను నిషేధం విధించడంతోపాటు చట్ట ప్రకారం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటామని అన్నారు. మిల్క్ క్రాంతి పథకం కింద రోజుకు 1.5 కోట్ల లీటర్ల పాల ఉత్పత్తి జరిగేలా చేస్తాం అని తెలిపారు. రైతులకు పాల సబ్సిడీని రూ.5 నుంచి రూ.7కి పెంచనున్నట్లు ప్రకటించారు. అధికారంలోకొస్తే బజరంగ్‌దళ్‌ను బ్యాన్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో ప్రకటించింది. అలాగే మైనార్టీ రిజర్వేషన్లను పునరుద్దరిస్తామని తెలిపింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం లోకొస్తే బజరంగ్‌దళ్‌ను బ్యాన్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో ప్రకటించడం కలకలం రేపుతోంది. మైనారిటీ, మెజార్టీకి సంబంధం లేకుండా బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామని వెల్లడించి ప్రకంపనలు రేపింది. మరోవైపు కాంగ్రెస్ హామీ సంతుష్టీకరణ రాజకీయాలకు పరాకాష్ట అని భారతీయ జనతా పార్టీ మండిపడింది. బజరంగ్ బలీకి జై అనే నినాదాలు చేస్తే.. కాంగ్రెస్ అడ్డుకోవాలనుకోవడం హనుమంతుడిని అవమానించడమేనని బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర విమర్శించారు. మే 10న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన చెప్పారు. ఇటు ఢిల్లీలో బజరంగ్ దళ్ కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ హామీపై సంఘ్ పరివార్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎఫ్ఐని బ్యాన్ చేయడం ద్వారా కర్ణాటకను బీజేపీ సురక్షితంగా ఉంచిందని కేంద్ర హోం మంత్రి ఇటీవలే ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించారు.

## ఉద్యోగుల జీవితాలతో చెలగాటం..

**మొదటిపేజీ తరువాయి..**
ఉత్తర్వులిచ్చింది. ఎపి సైతం గ్రాట్యుటీ, కుటుంబ పెన్షన్‌కు అవకాశం కల్పించినా ఉద్యోగులు దాచుకున్న మొత్తాన్నీ తిరిగి ఇవ్వాలని మెలిక పెట్టింది. సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగులు ఐక్య ఉద్యమాలు నిర్మించినప్పుడే ప్రభుత్వాలు దిగి వస్తాయని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇరు రాజధానుల్లో వరుసగా నిరసన ప్రదర్శనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం తప్ప చేసిందేమీ లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పోరాటాలు అణచివేయడం తప్ప సమ్యలను పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. వీంతా బలమైన ఐక్యసంఘటనలుగా ఏర్పడి పోరాడుతూనే ఉన్నారు. సిపిఎస్ అమల్లోకొచ్చి దశాబ్దంన్నర కావస్తోంది. ప్రస్తుతం ఎపిలో అధికార, ప్రతిపక్షాలుగా ఉన్న టిడిపి, వైసిపిలు దానికి అనుకూలంగా నిలిచాయి. 2004 సెప్టెంబర్ నుంచే ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తెచ్చి మరీ సిపిఎస్‌ను అమల్లో పెట్టింది. వామపక్షాలు అధికారంలో ఉన్న కేరళ, త్రిపుర, బెంగాల్‌లో మాత్రమే అప్పుడు సిపిఎస్ అమలు కాలేదు. సిపిఎస్ అనేది ఉద్యోగులకు ఏ మాత్రం భరోసా లేని గందరగోళ వ్యవహారం. ఉద్యోగుల జీతాల్లో నెలకు పదిశాతం మినహాయించుకొని అంతే మొత్తంలో ప్రభుత్వం తన వాటాను జత చేస్తుంది. వాటితో ఉద్యోగులు రిటైరయ్యాక పెన్షన్ ఇస్తారు. పెన్షన్ ఎంత వస్తుందో తెలీదు. కనీస సమాచారం ఇచ్చే కార్యాలయం రాష్ట్రంలో లేదు. పైపెచ్చు సిపిఎస్ నిధులను షేర్ మార్కెట్‌లో పెడతారని సమచారం. ప్రపంచ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో ఏ క్షణం షేర్ మార్కెట్ పుంజుకుంటుందో ఏ క్షణం కుప్పకూలుతుందో తెలీదు. రిటైరయ్యాక ఉద్యోగులు దాచుకున్న సొమ్మును తీసుకోవాలంటే 30 శాతం ఆదాయపన్ను కట్టాలనడం మరీ దారుణం. సిపిఎస్ పర్యవసానాలు ఇంత ఘోరంగా ఉన్నందునే ఉద్యోగుల్లో అంతకంతకూ ఆందోళనలు పెల్లుబుకుతున్నాయి. వీటిపై దృష్టి సారించి ఓ నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే.

## పవార్ రాజీనామా..!

**మొదటిపేజీ తరువాయి..**
దేశ రాజకీయాలను దశాబ్దాలపాటు శాసించిన పవార్ అనూహ్యంగా తీసుకున్న నిర్ణయంతో అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని శరద్ పవార్ తీసుకున్న నిర్ణయంతో పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. పార్టీ పదవి నుంచి తప్పుకుంటానని, ప్రజా జీవితం నుంచి కాదని ఆయన చెప్పారు. పవార్ రాజీనామాతో మహారాష్ట్ర రాజకీయాల్లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. వయసు మీద పడుతుండటం, అనారోగ్యం కారణంగానే శరద్ పవార్ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారని తెలుపుతున్నారు. తన కుమార్తె సుప్రియా సూలేకు అధ్యక్ష పదవిని కట్టబెట్టేందుకే శరద్ పవార్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న ప్రచారం జరుగుతుంది. అయితే అసలు కారణాలు తెలియాల్సి ఉంది. అయితే ఇటీవల తన మేనల్లుడు అజత్ పవార్ బీజేపీలో నలభై మంది ఎమ్మెల్యేలతో చేరతారన్న వార్తల నేపథ్యంలో శరద్ పవార్ ఈ ప్రకటన చేశారా అన్నది కూడా తెలియాల్సి ఉంది. పార్టీ నేతలు మాత్రం రాజీ చేయవద్దంటూ పెద్దయెత్తున నినాదాలు చేస్తున్నారు. రాజీనామా నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అయితే ఎన్సీపీ అధినేత శరద్ పవార్ ఎవరూ ఊహించని నిర్ణయం తీసుకున్నా..తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ఎన్సీపీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు పవార్ మీడియా సమావేశంలో తెలిపారు. నేను ఎన్సీపీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగుతున్నానని శరద్ పవార్ ప్రకటన చేశారు. దీంతో కార్యకర్తలు శరద్ పవార్ మద్దతుగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. శరద్ పవార్ రాజీనామాతో ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. రాజీనామాను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్సీపీ అధ్యక్ష పదవి నుంచి మాత్రమే వైదొలగుతున్నానని..రాజకీయాల నుంచి తప్పుకోవడంలేదని పవార్ స్పష్టం చేశారు. నేను ప్రజాజీవితం నుంచి రిటైర్ అవడంలేదు..ఎన్సీపీ అధ్యక్ష పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నానని శరద్ పవార్ అన్నారు.గత కొంతకాలంగా ఎన్సీపీలో అంతర్గత కుమ్ములాటలు ఎక్కువవయ్యాయని ప్రచారం జరుగుతోంది. శరద్ పవార్ సోదరుడి కుమారుడు అజిత్ పవార్ పార్టీపై తిరుగుబాటు ఊహాగానాలు వినిపిస్తున్న సమయంలో శరద్‌పవార్ ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది. శరద్ పవార్ రాజీనామాతో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందని.. పవార్ రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఎన్సీపీ కార్యకర్తలు కోరుతున్నారు. 1999లో పీఏ సంగ్మా, తారీఖ్ అన్వర్లతో కలిసి శరద్ పవార్ ఎన్సీపీ పార్టీ స్థాపించారు. రెండు దశాబ్దాలుగా ఎన్సీపీని ముందుండి నడిపిస్తున్నారు. మహారాష్ట్ర రాజకీయాల్లో ఎన్నో ఆటోపోటులను ఎదుర్కొని పార్టీని ముందుకు నడిపించారు. మహారాష్ట్రలో మహావికాస్ అఘాడి కూటమిలో శరద్‌పవార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన పార్టీ పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకోవడంతో ఎంవీఏ కూటమి భవిష్యత్ గందరళగోళంలో పడింది. మరోవైపు బీజేపీపై పోరాటంలో విపక్షాలను ఒకే తాటి మీదకు తెచ్చేందుకు పవార్ ఎంతో కృషి చేస్తున్నారు. ఇలాంటి ఆయన పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పు కోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

## రైతులను ఆదుకుంటాం..

**మొదటిపేజీ తరువాయి..**
రైతు సమితి అన్నారు. గ్రామీణ కష్టాలను తెలిసిన నేత కేసీఆర్ అని, ఇవాళ జలవనరులు పెరిగాయంటే కేసీఆర్ సంకల్పం వల్లే సాధ్యమైందన్నారు. రైతులకు కేసీఆర్ అండగా ఉంటారన్నారు. 19వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, ఎకరానికి రూ.10వేల నష్ట పరిహారం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని రైతులంతా విశ్వాసంతో ఉండాలని, ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసానిచ్చారు. ఇప్పటికే ఏడున్నర లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే డబ్బులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏ కల్చర్ వద్దని గొంతు చించుకున్నారో.. ఇప్పుడు అదే కల్చర్‌ను కర్నాటకలో అవలంబిస్తున్నారని విమర్శించారు. ప్రధాని కర్ణాటకకే ప్రధానినా? మిగతా రాష్ట్రాల్లో సిలిండర్, పాలు ఎందుకు ఇవ్వరని అంటూ అంటూ విమర్శించారు. పిరమైన ప్రధానిని ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. అదానీ కొన్న ఎయిర్‌పోర్ట్‌కి జీఎస్టీ లేదు కానీ.. పాలు కొన్న సామాన్యుడికి జీఎస్టీ ఉందంటూ ఆరోపించారు.నరేంద్రమోడీ దేశానికా..? లేక కర్నాటక రాష్ట్రానికి ప్రధానమంత్రా..? అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కర్ణాటకలో ఎన్నికల సందర్భంగా.. మూడు సిలిండర్లు ఫ్రీ ఇస్తామని బీజేపీ మేనిఫెస్టోలో పేర్కొన్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ తీసుకున్న ప్రతి నిర్ణయం పేద ప్రజల కోసం ఉంటుందన్నారు. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోయారని, సీఎం కేసీఆర్ స్వయంగా పంట పొలాలను పరిశీలించారని చెప్పారు. రాళ్ల వాన కారణంగా వరి ధాన్యం తడిసిపోయిందని, నష్టపోయిన పంట పొలాలను తాను కూడా స్వయంగా పరిశీలించానని తెలిపారు. రాష్ట్రంలో నీళ్లు ఎక్కువగా ఉండడం వల్ల రైతులు వరి పోలాలు సాగు చేశారని మంత్రి కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అంటే రైతు ప్రభుత్వం అని చెప్పారు. సిరిసిల్ల జిల్లాలో 13 మండలాల్లో 19 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అధికారులు అంచనా వేశారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి రైతు నమ్మకంగా ఉండాలన్నారు. సివిల్ సప్లై ద్వారా 7 1/2 లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశామన్నారు. గతం కంటే ఈసారి ఎక్కువగా వరి ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రాష్ట్రంలో రైతులెవరూ ఆందోళన చెందవదన్నారు.

## ఒడిషా పార్క్‌లో అరుదైన నల్లపులి మృతి

### పులిశరీరంపై గాయాలు గుర్తించిన అధికారులు

**భువనేశ్వర్,మే2,(నమస్తే కూకట్‌పల్లి):** ఒడిశా రిజర్వ్‌లో అరుదైన నల్లపులి మృతి చెందింది. మయూర్‌భంజ్ జిల్లాలోని సిమిలిపాల్ నేషనల్ పార్క్‌లోఅరుదైన నల్లపులి (సూడో-మెలనిస్టిక్) చనిపోయిందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సుశీల్ కుమార్ పొప్లి



తెలిపారు. ఏప్రిల్ 30న ఉదయం సిమిలిపాల్ సౌత్ డివిజన్ సిబ్బంది ,నవనా సౌత్ రేంజ్ సమీపంలో విగతజీవిగా ఉన్న నల్లపులిని గుర్తించారు. దీనిని టి 27గా గుర్తించి మూడున్నర సంవత్సరాల వయస్సున్న మగ పులని అధికారులు నిర్ధారించారు. పులి శరీరంపై గాయాలున్నాయి. నమూనాలను ఒడిశా యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ , వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాకి పంపారు. జాయింట్ టాస్క్ ఫోర్స్ (జెటిఎఫ్) సభ్యులు, ఫీల్డ్ డైరెక్టర్ డిడి సిమ్లిపాల్, వెటర్నరీ వైద్యులు , ఇతర సిబ్బంది సమక్షంలో పోస్ట్‌మార్టం చేశారు. పోస్టుమార్టం అనంతరం నల్ల పులి మృతదేహాన్ని దహనం చేసినట్లు అధికారులు తెలిపారు.



## కాళీమాతను పోలి ఉండేలా అసభ్య చిత్రాలు

### ట్విట్టర్ నుంచి తొలగించి క్షమాపణలు చెప్పిన ఉక్రెయిన్

**న్యూఢిల్లీ,మే2,(నమస్తే కూకట్‌పల్లి):** కాళీ మాత చిత్రాన్ని పోలి ఉండేలా ట్విట్టర్‌లో పోస్టులు చేసిన ఉక్రెయిన్ రక్షణ శాఖ.. తాజాగా భారత్‌కు క్షమాపణలు చెప్పింది. అధికారిక ట్విట్టర్ ఖాతాలో హాలీవుడ్ నటి మార్లిన్ మన్రోను గుర్తుకు తెచ్చేలా 'వర్క్ ఆఫ్ ఆర్ట్' అనే క్యాప్షన్‌తో ఏప్రిల్ 30న ఓ చిత్రాన్ని షేర్ చేసింది. ఈ ఫొటోలో పైకి లేస్తున్న స్కర్ట్‌తో ఉన్న స్త్రీ ఉంది. కానీ ఈ స్త్రీ డ్రెస్సింగ్ అంతా కూడా హిందూ దేవత మహంకాళీ అవతారాన్ని పోలి ఉంది. దీంతో ఇండియన్ నెటిజన్లు సోషల్ మీడియాలో తీవ్రంగా మండిపడ్డారు. ఈ విషయంపై భారత విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ జోక్యం చేసుకోవాలంటూ డిమాండ్ చేశారు. ఉక్రెయిన్ క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ విమర్శల నేపథ్యంలో పోస్టు చేసిన ఇమేజ్ ను ఉక్రెయిన్ రక్షణ శాఖ తమ ట్విట్టర్ ఖాతా నుంచి డిలీట్ చేసింది. తాజాగా ఉక్రెయిన్ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఎమినే జెపర్ ట్విట్టర్ వేదికగా ఇండియాకు క్షమాపణలు చెప్పారు. కాళీదేవిని తప్పుగా చూపేలా ట్వీట్ చేసినందుకు రిగ్రేట్ గా ఫీలవుతున్నట్టు తెలిపారు. భారతీయ సంప్రదాయాలను ఉక్రెయిన్ ఎప్పుడూ గౌరవిస్తుందని, మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

## అగ్నిప్రమాదంలో నలుగురు బాలికల దహనం

**పాట్నా,మే2,(నమస్తే కూకట్‌పల్లి):** బీహార్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు ముజఫర్ పుర్ జిల్లాలోని రామ్‌దయాల్ ప్రాంతంలోని ఓ మురికివాడలో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బాలికలు మృతి చెందగా, ఏడుగురు గాయపడ్డారు. ఇంట్లో వస్తువులన్నీ కాలి బూడి దయిపోయాయి. సమాచారం అందుకున్న



పోలీసులు , ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి ప్రమాదం పెరక్కుండా చేశారు. క్షతగాత్రులను ఎస్ కే ఎమ్ హెచ్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## మిషన్ భగీరథ నీళ్లు ఏవీ?

### కొత్తగూడెం ఎమ్మెల్యే ఇంటిముందు బిందెల ప్రదర్శన

**కొత్తగూడెం,మే2,(నమస్తే కూకట్‌పల్లి):** మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీరు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్న వేళ చాలకాలం తరవాత మహిళలు బిందెలతో ప్రదర్శన చేశారు. నీళ్లు రావడం లేదంటూ ఆందోళనకు దిగారు. ఇంటింటికి మంచినీళ్లు ఇస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం గొప్పలు చెప్తున్నా..క్షేత్ర స్థాయిలో మాత్రం అమలవడం లేదని అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పనులు పూర్తి కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి ఎద్దడితో అలమటిస్తున్నారు. తాగునీరు సరఫరా చేయాలంటూ బిందెలతో నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తాగునీటి కోసం మహిళలు బిందెలతో నిరసన తెలిపారు. కిన్నెరసాని మంచినీటిని ప్రతీ రోజు విడుదల చేయాలంటూ కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు క్యాంపు కార్యాలయం ఎదుట బీఎస్పీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో మహిళలు ఆందోళన నిర్వహించారు. వారం రోజులుగా కిన్నెరసాని మంచినీళ్లు రాకపోవడంతో తాము ఇబ్బంది పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తాను అపర భగీరథుడిగా చెప్పుకునే వనమా వెంకటేశ్వరరావు 9 రోజులుగా కొత్తగూడెం పట్టణంలో తీవ్రస్థాయి మంచి నీటి ఎద్దడి ఉంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కిన్నెరసాని మంచినీళ్లను రోజు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## జగిత్యాల జిల్లా పరిధిలో మే 31 వరకు పోలీస్ యాక్ట్ అమలు

**జగిత్యాల మే 02 ( ప్రజామంటలు):** జిల్లా పరిధిలో 22 (1) (ఏ)నుండి (ఎఫ్) మరియు 22 (2) (ఏ) అండ్ (బి) అండ్ సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76 యాక్టు తేది 01-05-2023 నుండి 31-05-2023 వరకు అమలులో వుంటుంది అని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి. వివిధ కారణాలచే ర్యాలీలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరుడికి అందజేయాలి

**కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన ధర్మ సమాజ్ పార్టీ**

**జనగామ మే 02 (ప్రజామంటలు):** ధర్మ సమాజ్ పార్టీ (డి.ఎస్.పి.) వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కి భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరుడికి అందజేయాలని వినతి పత్రం



అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిరంజీవి మహారాజ్, ఉపాధ్యక్షుల ప్రవీణ్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మహారాజ్, మీడియా ఇంచార్జి రాజు, జిల్లా మహిళా నాయకురాలు ఉమ మహారాణి, జిల్లా నాయకులు బాబు రావు, మహారాజ్ మండలాల డి.ఎస్.పి. పార్టీ అధ్యక్షులు కిట్టయ్య మహారాజ్, పవన్ కళ్యాణ్ మహారాజ్, పాదయాత్ర బృంద సభ్యుడు నరేష్ మహారాజ్, ఉపాధ్యక్షులు అనిల్ మహారాజ్, వివిధ మండలాల డిఎస్పి పార్టీ ముఖ్య నాయకులు రవి మహారాజ్, పర్శరాములు మహారాజ్, మధు మహారాజ్, మహారాజ్, రాజు మహారాజ్, కార్తీక్ మహారాజ్, రవి మహారాజ్, బాబు మహారాజ్, పి. రాజు మహారాజ్, ప్రశాంత్ మహారాజ్ ,నరేష్ మహారాజ్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న 'జడ్జి నిహారిక' కు సన్మానం

**కోరుట్ల మే 02 (ప్రజామంటలు):** బదిలీపై వెళ్తున్న కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి నిహారిక ను కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్ది నర్సయ్య,




ప్రధాన కార్యదర్శి బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు కొంపల్లి సురేష్ ట్రెజరర్ రాజశేఖర్ , సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చాప వందన, లేడీ రిప్రెసెంటేటివ్ సదుల మాధురి, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ విజయ్ సాయి, అరుణ్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎస్పీ భాస్కర్

**ధర్మపురి మే 02 (ప్రజామంటలు):** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంనకు జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ (ఎస్పీ) భాస్కర్ కుటుంబ సమేతంగా వచ్చి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని అలాగే అనుబంధ దేవాలయములలో గల స్వామివార్లను దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం సాంప్రదాయం ప్రకారం మేళ తాళాలతో స్వాగతం పలికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన



తదుపరి దేవస్థానం రెనవేషన్ కమిటి చైర్మన్ ఇందారపు రామయ్య కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, రెనవేషన్ కమిటి సభ్యులు చుక్క రవి, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, స్థానిక ఎస్.ఐ. కిరణ్ కుమార్, కార్యనిర్వహణాధికారి పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో (మామ్) తక్కువ తీవ్ర లోప పోషణ

- పిల్లలకు బాలామృతం ప్లస్సు పంపిణి

**గొల్లపూడి మే 02 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ అంగన్వాడీ కేంద్రంలలో మామ్ మోడ్రేట్ అక్యూట్ మాల్న్యూట్రిషన్ తక్కువ తీవ్ర లోప పోషణ వున్న పిల్లలకు మరియు ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు ఎత్తులు చుట్టుకొలతలు తీసిన ప్రకారముగవారికి సర్పంచ్ ఏరవేణి రమేశ్ ఆధ్వర్యంలో బాలామృతం ప్లస్ పంపిణీ జేశారు. బాలామృతం ప్లస్ లో ఉండే పదార్థాలు వేయించిన గోధుమలు వేయించిన శెనగపప్పు మిల్క్ పౌడర్ వేయించిన పల్లీలు వేయించిన అటుకులు, చక్కర, నూనె, క్యాల్షి యం, విటమిన్ ఏ, బి, వన్ బి టు బి12 సి పోలిక్ యాసిడ్ నియాసిన్ జింకులతో బలపరచబడింది అని తల్లులకు వివరించి బాలామృతం ప్లస్సు పిల్లలకు పెట్టేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కొని గాలి సోకకుండా ఒక డబ్బాలో నిల్వ చేసుకొనవలెనని పిల్లలకు ఒక గిన్నెలో తీసుకొని పరిశుభ్రమైన వాటరు చేర్చి మిశ్రమం మెత్తగా అయ్యేంతవరకు కలిపి చెంచాతో బిడ్డకు తినిపించవలెనని పిల్లలకు లడ్డు లాగా, పాయసం లాగా, ఇడ్లీ లాగా, చపాతీ లాగా, దోసె లాగా తయారు చేసి ఇవ్వవచ్చునని తల్లులకు చెప్పడం ఒక ప్యాకెట్ ఒక కేజీ ఉంటుందని పిల్లల యొక్క బరువును పట్టి ప్యాకెట్స్ ఇవ్వడం జరుగుతుందని తెలుపనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం సర్పంచ్ ఇరవేణి రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి




హన్మండ్లు, ఉప సర్పంచ్ చిత్తారి అంజవ్వ, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అలీ, ఎంపీఓ సురేష్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, ఐకెపి ఎపిఎం త్రివేదిని, ఐకెపి మండల అధ్యక్షురాలు అనిత, అంగన్వాడీ లాల్ బి, లలిత, హరిత విఓఏ, కాశ అంజలి, జయపాల, తల్లులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు ప్రదానం చేసిన కాసుగంటి కుటుంబం

**జగిత్యాల మే 02 (ప్రజా మంటలు) :** ఎస్ కెఎన్ఆర్ కళాశాలలో క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాసుగంటి కుటుంబం నుండి ప్రముఖ వకీలు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మణ్ రావు, జిల్లా అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాసుగంటి లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.... కాసుగంటి కుటుంబం ఇస్తున్న ఈ నగదు పారితోషకం విద్యార్థులకు ఉన్నత చదువులకు ఉపయోగపడాలని అలాగే వారు దేశసేవలో పాల్గొనాలని దిశా నిర్దేశం చేశారు. నగదు పారితోషికం పొందిన విద్యార్థులు : సి.హెచ్. నాగరాజు బి.ఏ విభాగం - టాపర్. సి.హెచ్. సుష్మిత బి.కాం విభాగం - టాపర్. ఏం. డి. ఇస్మాయిల్ బి.ఎస్.సి ఫిజిక్స్ విభాగం - టాపర్ . ఎన్. మానస బి.ఎస్. సి లైఫ్ సైన్సెస్ విభాగం - టాపర్ లకు ఒక్కొక్కరికి 40000/- చొప్పున అందజేశారు. అలాగే క్రీడల్లో రాణించిన ఏం. విజయ్ బి. ఎస్. సి. బి. జెడ్.సి విభాగం లకు 10000/- అందజేశారు. అలాగే ఎన్ సి సి లో బి,సి సర్టిఫికెట్స్ పొందిన కేడెట్స్ కు కూడా 10000/- పారితోషకం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్ మాట్లాడుతూ... విద్యార్థులు జీవిత పాఠాలను నేర్చుకోవాలని, భవిష్యత్తు లో ఏమి కావాలనుకుంటునారో పూర్తి స్పష్టత తో ఇప్పుడే నిర్ణయించుకోవాలని, దాని కోసం తగిన శ్రమ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అతిథులుగా శ్రీపాల్ రెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగిత్యాల, రామకృష్ణారావు బార్ అసోసియేషన్ సెక్రటరీ జగిత్యాల, లక్ష్మీనారాయణ డిఆర్డిఏ పాల్గొనారు. కళాశాల ప్రిన్సిపాల్






డా.అశోక్, వైస్ ప్రిన్సిపాల్ టి. కరుణాకర్, ఎన్ సి సి కేర్ టేకర్ బి.ఎలిజబెత్ రాణి, అధ్యాపకులు సందీప్, రాజేశం, వేణు, రవి కుమార్, గోవర్ధన్, ప్రకాశ్, లక్ష్మణ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతి కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

- భా.సు.స. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.సి.ఎస్. రాజు

**జగిత్యాల మే 02 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మండల కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు మద్దతు పలికి వేంటనే వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని భారత్ సురక్ష సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.సి.ఎస్. రాజు, అక్కినపల్లి కాశీనాథం మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొబేషనరీ కాలం పూర్తి చేసుకున్న రెగ్యులర్ చేయాలని, జూనియర్ పంచాయతి కార్యాదర్శులను వెంటనే రేగ్యులర్ చేస్తూ జి.ఓ. విడుదల చేయాలని, గడిచిన 4 సం.ల కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని. జి.ఓ.పి.ఎస్. లను కూడా రేగ్యులర్ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతి కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్ నిర్ధారించి ప్రకటించాలని, మరణించిన జూనియర్ పంచాయతి కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియా మకాలు చేపట్టాలని కోరారు. అర్హులైన సీనియర్ పంచాయతి కార్యదర్శులకు ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే పంచాయతీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు ఎలగందుల చంద్రశేఖర్, బిఎస్ఎస్ జిల్లా




ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథ%శీ%, సీనియర్ నాయకులు చందా సుగుణాకర్ రావు, గంద్ర ప్రవీణ్ రావు, షీలా గంగారాం, వనమాల సత్యనారాయణ, బండి సత్యనారాయణ, తునికి అంజన్న, కొలుగూరి ప్రసాద్ రావు, నరెందుల శ్రీనివాస్, బొందుకురి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల వేగం పెంచండి

- అకాల వర్షాలతో అన్నదాతలకు నష్టం
- కొనుగోళ్లు అన్నిచోట్ల చేపట్టాలి
- టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రాజన్న డిమాండ్

**జగిత్యాల మే 02 (ప్రజామంటలు):** కోసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన రైతన్నలకు అకాల వర్షాలతో నష్టం జరుగుతుందని కొనుగోళ్లలో వేగం పెంచాలని తెలుగుదేశం జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ మహంకాళి రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల మండలంలోని పలుగ్రామాల్లో కొనుగోళ్ల కేంద్రాల్లో రైతుల తడిసిన వరి ధాన్యాన్ని టిడిపి నాయకులతో కలిసి రాజన్న పరిశీలించారు. ఈ సందర్భంగా మహంకాళి రాజన్న మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కోసి కొనుగోలు కేంద్రాల్లో పోసారన్నారు. కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంతో కురిసిన అకాల వర్షాలతో రైతులు నష్టపోతున్నారన్నారు. వరి దాన్యములోని తేమ పేరిట జరిగే ఆలస్యంతో రైతులు దళారులకు 16 వందలకే అమ్ముకొంటు నష్టపోతున్నారన్నారు. రైతుకు పంటకు గిట్టుబాటు ధర వరికి 3 వందలు, మక్కలు, పప్పు ధాన్యాలకు 5 వందలు, పసుపు, మిర్చి 15 వందలు ఇవ్వాలని రాజన్న ప్రభుత్వాన్ని కోరారు. సత్వరమే అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించాలని, కొనుగోళ్లు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని మహంకాళి రాజన్న కోరారు. స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించి వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరిగేలా



చర్యలు చేపట్టాలని కోరారు. ఆయన వెంట టిడిపి నాయకులు బత్తుల కొండయ్య యాదవ్, సోమ నారాయణరెడ్డి, కోయ బాలకృష్ణ, నక్క లక్ష్మణ్, అరికేల గంగారెడ్డి, నారాయణ, గంగన్న, శ్రీనివాస్, బత్తుల రాజశేఖర్, రమేష్, లింగన్నలు ఉన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలి

**ఇబ్రహీంపట్నం మే 02 (ప్రజామంటలు):** 2018 ఉద్యోగ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన జూనియర్ పంచాయతీ సెక్రెటరీలను మరియు ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించబడిన పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. గత ఏప్రిల్ 12 తేదీ కి 4 సంవత్సరాలు ఉద్యోగం కాలాన్ని పూర్తిచేసిన జూనియర్ మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతీ



కార్యదర్శులను నోటిఫికేషన్ ప్రకారం రెగ్యులర్ చేయాలి. అని గత 5 రోజులుగా మండల పరిషత్ కార్యాలయ ముందు సమ్మె చేయుచు నిరసన తెలుపుతున్న, జూనియర్ పంచాయతీ మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల దీక్ష శిబిరం సందర్శించి జెపిఎస్ %ఒ% ఓపిఎస్ లకు మద్దతు తెలపడం జరిగింది. జూనియర్ మరియు ఔట్ సోర్సింగ్ సెక్రెటరీలను రెగ్యులర్ చేయాలని గత 4 సంవత్సరాల సర్వీస్ కాలాన్ని లేకించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కంతి రమేష్, టిజేఎస్ మండల కన్వీనర్ టీజేఎస్ నాయకులు రెబ్బటి మల్లయ్య యాదవ్, మండల కార్యదర్శి కళల ప్రవీణ్ ముదిరాజ్, జిపిఎస్ ల మండల కన్వీనర్ గూడూరి శ్రీకాంత్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వప్రగతి విద్యాలయ పూర్వ విద్యార్థుల అపురూప ఆత్మీయ సమ్మేళనం

**హుజురాబాద్ మే 02 (ప్రజామంటలు):** హుజురాబాద్ పట్టణంలోని విద్యాలయం 97 -98 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపురూప ఆత్మీయ సమ్మేళనం స్థానిక మధువన్ గార్డెన్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం హాజరైన పూర్వ విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ తమ గురువులు సరైన దిశా నిర్దేశం చేయడం వలన నేడు సమాజంలో





ఉన్నతంగా జీవిస్తున్నామని వారి అనుభవాలను పంచుకొని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో విశ్వ ప్రగతి విద్యాలయ యాజమాన్యం మాద రాజిరెడ్డి, కోరెం సంజీవ రెడ్డి, ఎన్. రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కేతిరి సంపత్ రెడ్డి, సంజీవ్ కుమార్, శ్రీనివాస్ స్వామి, పి. శ్రీనివాస్, ఆనందం, రహీం, అర్చన, సుభాషిణి, మల్లారెడ్డి తదితర ఉపాధ్యాయ బృందం తో పాటుగా పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎక్స్టర్నల్ క్వాలిటీ, అస్సోరెన్సి స్టాండర్డ్స్

**జనగామ మే 02 (ప్రజామంటలు):** కాకతీయ మెడికల్ కాలేజ్ మైక్రోబయాలజీ డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ పద్మావతి సెంట్రల్ రిఫరెన్స్ లేబరేటరీ సౌత్ తెలంగాణ, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్స్టర్నల్ క్వాలిటీ అస్సోరెన్సి స్టాండర్డ్స్ నిర్వహించారు. క్వాలిటీ కంట్రోల్, హెచ్ఐవి పాజిటివ్ మదర్స్ నుండి పిల్లలకు




సోకకుండా ఎయిడ్స్ వ్యాధిని నియంత్రించడంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి దేశంలో రెండవ స్థానములో నిలిచిన మన మా ఎం.సి.హెచ్. హాస్పిటల్ సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డ్ వచ్చినందుకు కృషి చేసిన సిబ్బందిని సూపరెన్డెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజును, పిపిటిసి కౌన్సిలర్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, సహదేవును కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, ఎంజీఎం హాస్పిటల్ సూపర్డెంట్ చంద్రశేఖర్, డాక్టర్ పద్మావతి, డాక్టర్ మదన్ మోహన్, అడిషనల్ డైరెక్టర్ నవీన్ చే సన్మానించారు. అలాగే స్టేషన్ ఘన్పూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం కూడా సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీని సాధించారు. డాక్టర్ సంధ్య,, ల్యాబ్ టెక్నీషియన్ కరుణాకర్, రాధాదేవి కౌన్సిలర్ ఐసిటిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్య, జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, డాక్టర్లను సిబ్బందిని అభినందించారు. తెలంగాణలో జనగామ జిల్లా వైద్య సేవలు అద్భుతంగా జరుగుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, కమిషనర్ అజయ్ కుమార్, అభినందించారు.

# విభేద రాజకీయాలు సరికాదు!

కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే రాజకీయాలను అన్ని పార్టీలు దూరం పెట్టాలి. నిజానికి మైనార్టీల సంతుష్టీ కరణతో విభజన రేఖలు గీస్తున్నది రాజకీయ పార్టీలే. అన్ని వర్గాలను సమానంగా చూసే రాజకీయాలు దేశానికి అవసరం. ఇప్పటికే మత ప్రాతిపదికన దేశం విచ్చిన్నం అయ్యింది. విభజన జరిగింది. ఈ క్రమంలో సమాజంలో జరుగుతున్న అకృత్యాలను ఎవరు చేసినా..చేపట్టినా నిర్ద్వందంగా ఖండించాల్సిందే. అఘాయిత్యాలను ఎత్తిచూపాల్సిందే. మైనార్టీలను ఓటు బ్యాంకుగా చూసే దుస్థితి పోవాలి. వారిని ఈ దేశ సంస్కృతిలో భాగంగా చూడాలి. అలాగే సమస్యలను అజెండాగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ప్రధానంగా ఈ దేశంలో కమ్యూనిస్టులు ఇంకా మేల్కోవడం లేదు. పడికట్టు పదాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి రాజకీయ పబ్బం గడపాలనుకోవడం తప్పుకాక మరోటి కాదు. ప్రజల్లో ఐక్యతా నినాదాన్ని తీసుకుని రావాలి. కలసి పని చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. అంతేగాని హిందుత్వ పేరుతో రాజకీయాలు చేయడం మానాలి. కనీసం వచ్చే ఎన్నికలు లక్ష్యంగా ఇప్పటినుంచే ఈ రకమైన భావ జాలంతో ముందుకు సాగితే ఫలితం ఉండొచ్చు. ఇకపోతే వారు తమ ఉనికిని మరచి రాజకాయాలు చేయడం వల్లనే ప్రజలకు దూరమవు తూ వచ్చారు. అందుకే వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోవడానికి వారి పిడివాదాలే కారణం. ప్రపంచం అంతా మారు తోంది. ఏ దేశమైనా సమస్యలతోనే పోరాడుతోంది. వీరు నమ్ముతున్న చైనా కూడా ప్రజల సమస్యలను ఎజెండా చేసుకునే పోరాడుతోంది. అయినా అక్కడ ఇస్లాంకు స్థానం లేకుండా అణచివేస్తున్నారు. దీనిని ఇక్కడి కమ్యూనిస్టులు గుర్తించరు. కానీ భారతదేశంలో మాత్రమే కలసిమెలసి జీవించే విధంగా ప్రజలు ముందుకు సాగుతున్నారు. కానీ కలసి పోరాడాలన్న ఆకాంక్ష కమ్యూనిస్టు కార్యకర్తల్లోఉన్నా నేతలు ముందరి కాళ్లకు బంధం వేస్తున్నారు. ఇతర పార్టీలతో పొత్తులకు వెంపర్లాడుతున్న లెఫ్ట్ నేతలు సంస్థాగ తంగా బలహీనం అవుతున్నాయి. గతంలో కమ్యూనిస్టులకు ఉన్న ప్రజాదరణ కాలక్రమేణా కనుమరుగ వుతోంది. మారుతున్న కాలానుగుణంగా సిద్ధాంతాలను మార్చుకోకపో వడం లేదు. వీరు ఎంతసేపూ మరో పార్టీకి తోకపార్టీగా మారడం మినహా గట్టిగా చేస్తున్న ప్రయత్నాలు చేయడం మానేశారు. తెలంగాణలో పూర్తిగా అదృశ్యం అయిన లెఫ్ట్ పార్టీలు..మళ్లీ కెసిఆర్ తోక పట్టుకుని నడిచే ప్రయత్నం చేస్తున్నారు. కెసిఆర్ నీడలో బిజెపిని విమర్శించడం తప్ప సమస్యలపై సమరం చేసిన సందర్భాలు శూన్యం. అయినా ఆ పార్టీల్లో ఆత్మవిమర్శ అన్నది మచ్చుకైనా కానరావడం లేదు. పోరాటాల్లో ఆరితేరిన లెఫ్ట్ పార్టీలు ఎందుకనో



ప్రజల్లో స్థానం సంపాదించుకోలేక పోతున్నారు. లెఫ్ట్ బలహీనం కారణంగా ఇతర రాజకీయ పార్టీలు తమ స్థానాలను పదిలం చేసుకోవడంతో పాటు బలపడుతున్నాయి. ప్రజాస్వామ్యం లో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు లెఫ్ట్ పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి కనీసం కూటమిగా అయినా ముందుకు సాగాలి. కానీ కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా కూటమి అవకాశాలను వారే దెబ్బతీస్తున్నారు. విలీనం కావాలన్న ఆశ ఎలాగూ నెరవేరనప్పుడు కనీసం కూటమిగా ముందుకు సాగాలన్న గట్టి నిర్ణయం తీసు కోవడం లేదు. ప్రస్తుతం దేశం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటోందనీ.. ఈ దశలో వామపక్షాల ఐక్యత అత్యవసరమని పలు వామపక్ష పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, బ్యాంకు ఉద్యోగులు, మేధావులు వేర్వేరు రూపాల్లో నిరసన గళం వినిపిస్తున్నారు. ఇది మరింత విస్తృతమవ్వాల్సి ఉంది. ఇందుకు కమ్యూనిస్టులు నిస్వార్థంగా అడుగులు వేయడం లేదు. అందుకే భాజపా వ్యతిరేకగళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు, మేధావులు, సిద్ధాంత కర్తలు, మైనారిటీలు, దళితులందరూ ఒకే వేదిక మీదకు రావడంపై తక్షణం దృష్టిపెట్టాల్సి ఉంది. వామపక్ష కూటమి విదేశాల్లో విజయాలపై చర్చిస్తున్నా దేశంలో మాత్రం అందుకు అనుగుణంగా అడుగులు పడడం లేదు. ఎంతసేపు ఆర్ఎస్ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మగా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబిస్తోందని, హిందుత్వ విధానాలు అవలంబిస్తోందని వామపక్ష నేతలు దుయ్యబడుతున్నా..లాభం లేకుండా పోతోంది. అయితే మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది.హిందువులు ఏదైనా చేస్తే దానిని తీవ్రంగా పరిగణించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ముస్లిం తీవ్రవాదాన్ని మాత్రం గట్టిగా ఖండిం చడంలో నాలుకలు మడతపడేస్తున్నారు. ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందు వుల్లో లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహి స్తోందని.. గత తొమ్మిళ్లలో మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగి పోయాయని అంటున్న వారు ఐఎస్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. ఇక లెఫ్ట్ ఐక్యత లేదా విలీనం విషయంలో సిపిఐ ఎప్పుడూ ఉదారంగా మాట్లాడుతుంటుంది. కానీ సిపిఐకి బలం లేకుండా పోయింది. ఇటీవల ఉన్న జాతీయ పార్టీ ముద్రను కూడా కలోపోయింది. ప్రతిసారీ జరిగే లెఫ్ట్ సమావేశాల్లో ఐక్యత, ఐక్య పోరాటల గురించి చెబుతున్నా కార్యాచరణ అన్నది లేకపోవడం కారణంగా కమ్యూనిస్టులు ముందుకు సాగడం లేదు. అందుకే ఒక్కో రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోతున్నారు. సత్వర రాజకీయ అవసరాలపైనా చర్చించి ప్రజల్లో నమ్మకం కలిగేలా చేస్తే తప్ప లెఫ్ట్‌కు అవకాశాలు లేవనే చెప్పాలి. ఈ క్రమంలో తమ ఆలోచనలకు దగ్గరగా ఉన్న లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించాలి. వామపక్ష ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేలా లెఫ్ట్ పార్టీలు ముందుకు రావాలి. ఈ క్రమంలో లెఫ్ట్ పార్టీలు నిర్మాణాత్మక రాజకీయాలకు పూనుకుంటే తప్ప ప్రజలు నమ్మరు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## దొంగతనంలో నిజాయితీ...

రెండు రోజులుగా కురుస్తున్నవర్షం సాయంత్ర సమయంలో ఆగిపోవడంతో , ఈరోజు దొంగతనంచేసైనా బియ్యం సంపాదించాలని తనఇంటినుండి బయలుదేరాడు శంకరయ్య. ఆమె తనఇంట్లోని బియ్యం చేటలోనికి పోసుకుని వంటగదిలోనికి వెళ్ళడం చూసిన శంకరయ్య, ఆఇంటిలోనికివెళ్ళి తన భుజం పైన తుండుగుడ్డలో అక్కడఉన్న బస్తాలోని



బియ్యం సోలడు పోసుకుని మూటకట్టడు,ఇంతలో వంటగదివద్ద అలికిడి కావడంతో అటకపైకి చేరి పెద్ద గంప వెనుక చేరాడు.

ఆఇంటి ఇల్లాలు వెలుపలకు వచ్చి, ఇంటి మధ్య గదిలో మంచంపై పడుకునిఉన్న, తన అత్తగారికి టీగ్లాసు అందించింది. తన అత్తగారితో మాట్లాడుతూ కూర్చుంది. కొంతసమయం గడచిన అనంతరం ఆమెకుమారులు ఇద్దరు వచ్చారు. మరికొంతసేపటికి ఆమెభర్తవచ్చి 'భగవతి ఇలారా " అనీ తన భార్యను పిలిచి "ఇవిగో మనం అమ్మయి పెళ్ళికి చేయించిన నగలు, ఇది పెళ్ళి కర్చులకు ఐదు లక్షలు తెచ్చాను " అని అక్కడ ఉన్న బీరువాలో వాటిని భద్రపరచి తాళాలు బీరువా పైన ఉంచి, లుంగీకట్టుకుని తన బట్టలు అక్కడఉన్న వంకీకి తగిలించి, భోజనానంతరం ఎవరిగదుల్లోకి వాళ్ళు వెళ్ళిపోయారు. శంకరయ్య అటకపైనుండి కిందికి దిగుదాము అనుకున్న సమయంలో, ఆయింటి చిన్నకుమారుడు తనగదిలోనుండీ వచ్చి వంకీకి తగిలించి ఉంచిన తండ్రి చొక్కాజేబులోనుండి వందరూపాయలు తీసుకుని తన గదిలోని వెళ్ళిపోయాడు. మరికొంతసేపటికి పెద్దకుమారుడు కూడా వందరూపాయలు తీసుకుని చొక్కవంకీకి తగిలించబోతుండగా తండ్రి గదివద్ద అలికిడి కావడంతో, చొక్కను అక్కడే వదలి తనగదిలోనికి వెళ్ళిపోయాడు పెద్దకుమారుడు.

తనగదిలోనుండి వెలుపలకు వచ్చిన ఆఇంటి యజమాని తన చొక్కా కిందపడి ఉండటంతో దానిలో ఉండవలసిన డబ్బులు తక్కువగా ఉండటంతో " భగవతి నాచొక్కజేబులో ఉన్న డబ్బులో రెండు వందలు తగ్గాయి. నీవు ఏమైనా తీసావా" అని అన్నాడు. మాకు తెలియదని అందరూ అన్నారు. "అమ్మా నువ్వు ఇక్కడేకదా ఉన్నావు "అన్నాడు . "కళ్ళ కనిపించని నాకు ఎలా తెలుస్తుంది? అంతా ఆపైవాడికే తెలియాలి "అన్నది. " ఉన్నవాళ్ళతో వేగలేకచస్తుంటె ఎవడే ఆపైవాడు "అన్నాడు ఆయింటి యజమాని.

తనగురించి తెలిసి, ఆ ముసలమ్మ చెపుతుందని ఊహించిన శంకరయ్య వేగంగా అటక దిగివచ్చీ , తనచేతిలోని బియ్యం మూట ఆ యింటి యజమాని కాళ్ళముందుఉంచి "అయ్య! గత రెండురోజులుగా వర్షం వలన ఎటువంటి కూలిపని దొరకలేదు. ఆకలితో ఉన్న మా అమ్మానాన్నలతో పాటు నాచెల్లెలు ఆకలి తీర్చడానికి తొలిసారి జీవితంలో దొంగతనానికి పాల్పడ్డాను. తమరు ఎటువంటి శిక్షవిధించినా అనుభవిస్తాను దయచేసి ఈబియ్యం మాత్రం తిరిగి తీసుకోకండి"అని చొక్కజేబులో డబ్బులు ఎవరుతీసింది చెప్పాడు.

" మూడుపూటలా మనం తినడమేకాదు పేదల ఆకలి మనం గమనించాలి అని తెలియజేసావు. నాయనా బీరువాలో నగలు ,ధనం ఉన్నప్పటికి వాటిని తీసుకోకుండా ఆకలి బాధతీర్చుకోవడానికి తొలిసారి దొంగతనానికి పాల్పడటం బాధాకరం.

ఆకలి ఎంతటి తప్పుడు పనిఅయినా చేయి స్తుంది. అని తన చొక్కాజేబు లోని డబ్బు అంతా శంకరయ్య చేక్కజేబులోపెడుతూ "రేపు ఉదయం పెద్దబజారులోని రంగయ్య హొటల్ వద్దకురా నీకు తగినపని నేను

యిస్తాను "అని బియ్యం మూట శంకరయ్య చేతిలోఉంచాడు ఆఇంటి యజమాని.చేతులు జోడించిన శివయ్య వడివడిగా తన ఇంటి వైపు అడుగులువేసాడు.

- డా. బెల్లంకొండ నాగేశ్వరరావు, చెన్నై

## విద్యా రంగానికి జకీర్ హుస్సేన్ విశిష్ఠ సేవలు

### మే 3... దివంగత రాష్ట్రపతి జకీర్ హుస్సేన్ వర్ధంతి

భారత దేశపు మొదటి ముస్లిం రాష్ట్రపతి, పదవిలో మరణించిన మొదటి భారత దేశ ప్రథమ పౌరులు జాకీర్ హుస్సేన్ (ఫిబ్రవరి 8, 1897 - మే 3, 1969). ఆయన మే 13 1967 నుండి మరణించినంత వరకు రాష్ట్రపతి పదవిలో ఉన్నారు. భారత 3వ రాష్ట్రపతి జాకీర్ హుసేన్ హైదరాబాదు (భారత దేశం)లో జన్మించారు. ఇతని తండ్రి పఖ్తూన్ జాతికి చెందిన వారు. ఆయన హైదరాబాదు నుండి ఉత్తరప్రదేశ్ లోని ఫరూఖాబాద్ జిల్లా ఖాయిమ్ గంజ్ కు వలస వచ్చారు. హుస్సేన్ ప్రారంభ ప్రాధమిక విద్య హైదరాబాద్‌లో పూర్తయింది. హుసేన్ ఇటావా (ఉత్తరప్రదేశ్) లోని 'ఇస్లామియా ఉన్నత పాఠశాల' లో చదువు కున్నారు. లక్నో విశ్వ విద్యాలయం క్రిస్టియన్ డిగ్రీ



కాలేజీ నుండి ఎకనామిక్స్ లో పట్టభద్రు డయ్యారు. ఉన్నతవిద్య అలీఘర్ లోని ఆంగ్లో మహమ్మడన్ ఓరియంటల్ కాలేజిలో అభ్యసించారు. ఇచట విద్యార్థి సంఘ నాయకునిగా గుర్తింప బడ్డారు.18 సంవత్సరాల వయస్సులో, అయన షాజహాన్ బేగంను వివాహం చేసుకున్నారు.

జాకీర్ హుస్సేన్ 23 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు, విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందంతో అయన నేషనల్ ముస్లిం విశ్వ విద్యాలయాన్ని స్థాపించారు. మొదట అలీఘర్లో 1920 అక్టోబర్ 29 శుక్రవారం స్థాపించ బడింది, తరువాత 1925 లో న్యూ ఢిల్లీ లోని కరోల్ బాగ్ కు మార్చబడింది. తరువాత మార్చి 1, 1935 న న్యూ ఢిల్లీలోని జామియా నగర్ కు మళ్లీ మార్చ బడింది. దీనికి జామియా మిలియా ఇస్లామియా (కేంద్ర విశ్వ విద్యాలయం) అని పేరు పెట్టారు.

జాకీర్ విత్తశాస్త్రంలో పి.హెచ్.డి. చేసేందుకు, 'బెర్లిన్ విశ్వ విద్యాలయానికి (జర్మనీ) వెళ్ళారు.1926 లో బెర్లిన్ విశ్వ విద్యాలయం నుండి ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ పొందారు. జర్మనీలో ఉన్నప్పుడు గాలిబ్ (1797-1868) జీవితగాథ, కవితా సంగ్రహాలను క్రోడీకరించారు. 1927లో మూసివేతను ఎదుర్కొంటున్న జామియా మిలియా ఇస్లామియాకు నాయకత్వం వహించడానికి అతను భారత దేశానికి తిరిగి వచ్చాడు.

భారత దేశానికి తిరిగి వచ్చి, జామియా మిల్లియా ఇస్లామియాకు ఇరవై ఒక్క సంవత్సరాలు ఆయన పదవిలో కొనసాగారు. మార్గ దర్శకులుగా మారారు. ముహమ్మద్ ఆంగ్లో ఓరియంటల్ కళాశాల (ఇప్పుడు అలీఘర్ ముస్లిం విశ్వ విద్యాలయం) వ్యవహారాల్లో ముఖ్యంగా చురుకుగా ఉన్నారు. మహమ్మద్ అలీ జిన్నా వంటి రాజకీయ ప్రత్యర్థుల ప్రశంసలను పొందారు.

బ్రిటిష్ వారితో పోరాటానికి, మహాత్మా గాంధీతో చేతులు కలిపి, "బేసిక్ విద్య" పై కఠోర పరిశ్రమ చేశారు. భారతదేశంలో విద్యాభ్యుదయానికి శ్రమించారు. ఈ కాలంలో హుసేన్ ఉత్తమ దార్శనికుడిగా, భారత విద్యా విభాగ మార్గదర్శకునిగా గుర్తింపు పొందారు. తమ రాజకీయ ప్రత్యర్థియైన మహమ్మద్ అలీ జిన్నా చేత కూడా పొగడ బడ్డారు. తన వ్యక్తిగత సంపదనంతా భారతదేశానికి ధారబోసిన దేశ భక్తులు.

భారత స్వాతంత్ర్యం తరువాత, అలీఘర్ ముస్లిం యూనివర్శిటి వైస్ ఛాన్సలర్ పదవిని అంగీకరించారు. స్వాతంత్ర్యం వచ్చిన ప్రథమ దశలో విద్యార్థుల ఉద్యమాలను, ముఖ్యంగా అలీఘర్ లో, అదుపులో ఉంచుటకు, ఆయన నియామకం ఎంతో ఉపయోగ పడింది. వైస్ ఛాన్సలర్ పదవీకాలం ముగిసిన తరువాత 1956 లో పార్లమెంటు సభ్యునిగా నామినేట్ చేయ బడ్డారు. 1957 లో బీహారు గవర్నరుగా నియమింప బడి, పార్లమెంటుకు రాజీనామా చేశారు.

బీహారు గవర్నరుగా 1957 నుండి 1962 వరకు సేవలందించిన తరువాత 1962 నుండి 1967 వరకు భారత ఉప రాష్ట్రపతి పదవిని అలంకరించారు. తదనంతరం మే 13 1967 న భారత రాష్ట్రపతిగా ఎన్నుకో బడ్డారు. అయన ప్రథమ ఉపన్యాసంలో "మొత్తం భారత దేశం నా ఇల్లు, ప్రజలందరూ నా కుటుంబం" అని పేర్కొన్నారు. తన అధ్యక్ష పదవీ కాలంలో, హుస్సేన్ హంగరీ, యుగోస్లేవియా, యుఎస్ఎస్ఆర్ మరియు నేపాల్ లకు నాలుగు దేశాలకు పర్యటించారు.1969 మే 3 న అయన మరణించగా, న్యూ ఢిల్లీ లోని జామియా మిలియా ఇస్లామియా క్యాంపస్‌లో ఖననం చేశారు.

అత్యల్పకాలం రాష్ట్రపతి పదవి నిర్వహించిన మొదటి వ్యక్తి. రాష్ట్రపతి పదవిలో ఉండగా మరణించిన మొదటి వ్యక్తి కూడా ఆయనే. (ఇప్పటి వరకు ఇద్దరు రాష్ట్రపతులు పదవిలో ఉండగా మరణించారు - డా.జాకీర్ హుస్సేన్, ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ ). ఈయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం 1963 లో 'భారతరత్న' పురస్కారాన్ని అందించింది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# ప్రభుత్వం x సుప్రీంకోర్టు కొలీజియం

యాభై ఏళ్ళ క్రితం న్యాయమూర్తుల ఖాళీలను భర్తీ చేసినప్పుడు, చాలా మంది న్యాయమూర్తులు తమ పదవులకు రాజీనామా చేసేవారు. ఇప్పుడా పరిస్థితుల నుంచి ఉపశమనం పొందుతున్నామనుకుంటే, ఇప్పుడదే పరిస్థితి హైకోర్టు స్థాయిలో జరుగుతోంది.నిర్మొహమాటంగా చెప్పాలంటే, దాన్నేం చేయాలో తెలియడం లేదు. న్యాయమూర్తులను నియమించే సుప్రీంకోర్టు కొలీజియం విధానం ఉనికికోసం పెనుగులాడుతోంది. సాంకేతికంగా దెబ్బలు తిని నేలకు కరుచుకుంటోంది. అది ఎదురు దెబ్బలను ఎలా తింటోందో ఒక్కసారి గమనించండి.
జస్టిస్ మురళీ ధరరావు కేసు ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేస్తున్న జస్టిస్ మురళీ ధరరావు దేశంలో ఉన్న అత్యుత్తమ న్యాయమూర్తులలో ఒకరు. ఆయన్ని మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం 2022 సెప్టెంబర్ 28వ తేదీన సిఫారసు చేసింది. కొలీజియం చేసిన ఈ సిఫారసు పైన ప్రభుత్వం స్పందించకపోవడంతో 2023 ఏప్రిల్ 19న మళ్ళీ కొలీజియం ఆ తీర్మానం చేసింది. "కేంద్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకుండా కొలీజియం సిఫారసును అలాగే నానబెట్టింది" అని ఆతీర్మానంలో గుర్తు చేసింది. స్పందన అవసరమా? నావరకు స్పందన అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వం ఏం చేయాలంటే, కొలీజియం సిఫారసును అమలు చేయాలి. అలా చేయనిపక్షంలో ఆ సిఫారసు పునఃపరిశీలనకు తిరిగి పంపాలి. ఆ సిఫారసు అమలు చేయలేదు సరికదా, పునఃపరిశీలించడానికి కూడా పంపలేదు.ఫలితంగా 2023 ఏప్రిల్ 19న సిఫారసును మళ్ళీ గుర్తు చేసింది. ఇది విఫలమవడంతో ఏ పరిస్థితులు ఏర్పడ్డాయి? ప్రధాన న్యాయమూర్తి లేకుండానే మద్రాసు హైకోర్టు ఆరు నెలలు గడిపేసింది. ఈ ఇబ్బందికరమైన స్థితిని సుప్రీంకోర్టు గమనించినప్పటికీ, మద్రాసు హైకోర్టు పరిపాలనా పరమైన ఇబ్బందిని ఎదుర్కొంది. మద్రాసు హైకోర్టుకు మరో న్యాయమూర్తిని నియమించాల్సిరావడం రెండవ సమస్య. మద్రాసు హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎస్.వి. గంగాపూర్ వాలాను నియమించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.
ఇప్పుడు మద్రాసు హైకోర్టులో ఉన్న జిస్టిస్ టి.రాజా అందరికంటే సీనియర్. ఎస్.వి. గంగాపూర్ వాలా కూడా జిస్టిస్ టి.రాజా కంటే జూనియరే. కాబట్టి, ఆయన జస్టిస్ రాజా పొందవలసిన స్థానాన్ని ఆక్రమించారు. న్యాయ వ్యవస్థలో ఇదొక శాపంలా తయారైంది. యాభై ఏళ్ళ క్రితం ముగ్గురు సీనియర్ న్యామయూర్తులు జస్టిస్ జె.ఎం. షెలత్, జస్టిస్ కె.ఎస్. హెగ్డే, జస్టిస్ ఎ.ఎన్. గ్రోవర్‌లను కాదని, వారందరికంటే జూనియర్ అయిన న్యాయమూర్తిని ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. రెండేళ్ళ తరువాత జస్టిస్ హెచ్. ఆర్.ఖన్నాను కాదని మరొక జూనియర్‌ను ప్రధాన న్యాయమూర్తిగా నియమించడంతో విసుగు చెంది, దానికి నిరసనగా రాజీనామా చేశారు. ఆ దుర్మార్గమైన చర్యలు హైకోర్టు స్థాయి లో ఇప్పటికీ కొనసాగుతున్నాయి.జస్టిస్ రాజా రాజీనామా చేశారా? చేయకపోతే ఎందుకు రాజీనామా చేయలేదు? వచ్చే మే 23వ తేదీన ఆయన రిటైర్ కాబోతున్నారు. ఆయన సెలవుపైన వెళ్ళవచ్చు లేదా కొనసాగవచ్చు.
కొలీజియం సిఫారసులకు కేంద్ర ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదు. హిమాచల్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సబిన ను నియమించాలని ముగ్గురు సభ్యుల సుప్రీంకోర్టు కొలీజియం 2023 ఫిబ్రవరి 7వ తేదీన సిఫారసు చేసింది. ఆ పదవికి జస్టిస్ సబీన అన్ని రకాలుగా తగినవారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. జస్టిస్ సబీనా హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టకుండానే ఈనె 19న రిటైరైపోయారు.
మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గంగాపుర్ వాలాను నియమించడంతో ఏర్పడిన సీనియారిటీ సమస్యను పరిష్కరించడానికి అక్కడే ఉన్న జస్టిస్ రాజాను రాజస్థాన్ హైకోర్టుకు సాధ్యమైనంత త్వరాగా బదిలీ చేయాలని ఈనెల 19న అయిదుగురు సభ్యుల కొలీజియం సిఫారసు చేసింది. దీనికంటే ముందు జస్టిస్ రాజాను రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ చేయాలని 2022 నవంబర్ 16న అయిదుగురు సభ్యుల కొలీజియం ప్రభుత్వానికి సిఫారసు చేసింది. (కొలీజియం సిఫారసును టైప్ చేయడంలో ఆ తేదీ 2022 నవంబర్ 24గా పడింది.)
దీనికి కారణం చెప్పలేదు కానీ, బహుశా మంచి పరిపాలన కోసం న్యాయం చేయడం కోసమే. తన బదిలీ విషయంలో పునఃపరిశీలించాలని జస్టిస్ రాజా 2022 నవంబర్ 23వ తేదీన విజ్ఞప్తి చేస్తే ఆ మరుసటి రోజునే ఆయన విజ్ఞప్తిని తిరస్కరించారు. దాంతో జస్టిస్ రాజాను సాధ్యమైనంత త్వర గా రాజస్థాన్‌కు బదిలీ చేయడం ఖరారైంది. ఈ సిఫారసులకు కూడా ప్రభుత్వం నుంచి స్పందన లేదు సరికదా, జస్టిస్ రాజా బదిలీని నిలుపుదలకు నిర్ణయం కూడా తీసుకోలేదు. జస్టిస్ రాజా ఈనెల 24వ తేదీన రిటైర్ అయ్యారు. కాబట్టి ఆయన బదిలీపైన పట్టుబట్ట లేదు. కొలీజియం తీర్మానం పైన



ప్రభుత్వ చర్యలను ఊహిస్తూ జస్టిస్ రాజా రాజస్థాన్ వెళ్ళడానికి తిరస్కరించారు. ఇలాంటి స్థితిలో ఏం చేయాలి? చేయడానికి ఏం లేదు. ఆయన్ని అభిశంసించడానికి కూడా సమయం లేదు.
రాజస్థాన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమిటి?
జస్టిస్ బిలాల్ నజ్కిని 2009లో ఒడిషా హైకోర్టుకు బదిలీ చేస్తూ, ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు. ఆ పదవిలో ఆయన ఉన్నది అక్కడ మూడు రోజులే.ఆర్థిక ఇబ్బందుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆ నియామకాన్ని తిరస్కరించింది. హిందూ స్థాన్ టైమ్సు ప్రకారం ఆయనక్కడ రిటైరైతే, జీవిత కాల పెన్షన్ కింద 75 లక్షల రూపాయలు ఒడిషా రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించాల్సి ఉంటుంది. జస్టిస్ రాజాను రాజస్థాన్‌కు బదిలీ చేస్తే, ఆయన జీవిత కాల పెన్షన్‌ను ఆ రాష్ట్ర ప్రభుత్వం భరించగలదా?
ఆర్.జాన్ సత్యన్, అబ్దుల్ హమీద్‌ల కేసులు
మద్రాసు హైకోర్టులో మరో ఆరుగురు న్యాయమూర్తులను పెంచాలని 2022 ఫిబ్రవరి 6వ తేదీన ముగ్గురు సభ్యుల కొలీజియం ప్రతిపాదించింది. న్యాయవాదుల నుంచి ఇద్దరిని 2022 మార్చిలో, మరో ఇద్దరిని అదే ఏడాది జూన్‌లో నియమించింది.జూన్‌లో నియమితులైన ఇద్దరిపైన వ్యతిరేక ప్రభావం ఉండవచ్చు. మిగతా ఇద్దరు ఆర్. రోహన్ సత్యన్, అబ్దుల్ ఘని అబ్దుల్ ఘనీల గురించి ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదు. ఆర్. రోహన్ సత్యన్ నిమామకంపైన ప్రభుత్వానికి భిన్నాభిప్రాయం ఉండడం వల్లనేమో ఆ నియామకాన్ని పునః పరిశీలించాలని కొలీజియంకు తిప్పిపంపింది. దీనిలో స్పష్టత లేదు. కానీ, ప్రభుత్వ అభిప్రాయం నేపథ్యంలో 2023 జనవరి 17న ఆ సిఫారసులను సుప్రీంకోర్టు కొలీజియం తిరిగి ఆమోదం తెలిపింది. తిరిగి ఆమోదం కోసం మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి ఆర్.రోమన్ సత్యన్‌ను హైకోర్టు న్యాయమూర్తిగా నియమించడానికి 2022 ఫిబ్రవరి 16న చేసిన సిఫారసను కొలీజియం వెనక్కి తీసుకుంది. మద్రాసు హైకోర్టుకు న్యాయమూర్తులుగా నియమించడానికి సుప్రీంకోర్టు కొలీజియం తరువాత కొన్ని పేర్లను సిఫారసు చేసింది. మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తులుగా నియమించడానికి అయిదుగురు న్యాయవాదులను, ముగ్గురు న్యాయాధికారులను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఆర్. రోహన్ సత్యన్ వీరందరి కంటే సీనియర్ అయిఉండాలి. సిఫారసు చేసిన వారిలో అయిదుగురు మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులుగా గడిచిన ఫిబ్రవరి 6వ తేదీన, మార్చి 23వ తేదీన నియమితులయ్యారు. వాటిలో వివాదాస్పదమైన గౌరి నియామకం కూడా ఉంది. చివరి ఇద్దరి సీనియారిటీ ప్రతికూల ప్రభావం చూపిందీ, లేనిది స్పష్టం కాలేదు.
కొలీజియం సిఫారసు చేసిన రామస్వామి నీలకందం, ఆర్.రోహన్ శ్యాం నియామకానికి సంబంధించి ప్రభుత్వం స్పందించ లేదు. పైగా, 2023 జనవరి 17న సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసును గౌరవించలేదు. ఈ గందరగోళా లన్నిటి మధ్య అబ్దుల్ ఘనీ అబ్దుల్ హమీద్ నియామకానికి సంబంధించిన సిఫారసును మర్చిపోయారు. 2022 ఫిబ్రవరి 16 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ స్పందన లేదు. ఆర్. రోహన్ సత్యన్, అబ్దుల్ ఘనీ అబ్దుల్ హమీద్, రామస్వామి నీలకందంల గురించిన సిఫారసుల భవిష్యత్తు ఏమిటో తెలియదు. కొలీజియం సిఫారసుల ఉపసంహరణ విషాదం గురించి ఎవరికీ ఏమీ తెలియదు.
ఇటీవలి పునరావృతాలు
అమితేష్ బెనర్జీ తనను కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తిగా నియమించమని 2019 జులై 25 చేసుకున్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు కొలీజియం ఆమోదిస్తూ ప్రభుత్వానిక సిఫారసు చేసింది. రెండేళ్ళ తరువాత 2023 జులై 21న ప్రభుత్వం దాన్ని వెనక్కి పంపింది. సుప్రీంకోర్టు కొలీజియం 2021 సెప్టెంబర్ 1వ తేదీన ఆ సిఫారసును ఉపసంహరించుకుంది. సక్యన్‌సేన్ పెట్టుకున్న విజ్ఞప్తిని 2019 జులై 24న సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. మూడేళ్ళ తరువాత ఆ సిఫారసును పునరాలోచించుకోమని ప్రభుత్వం 2021 సెప్టెంబర్ 27వ తేదీన తిప్పిపంపింది. సుప్రీంకోర్టు కొలీజియం 2021 అక్టోబర్ 8న తన సిఫారసును ఉపసంహరించుకుంది. ఎలాంటి తాజా సమాచారం లేకుండా, ఎలాంటి ప్రాతిపదిక లేకుండా ఆ ఇద్దరి ఫైళ్ళను 2022 నవంబర్ 25న పునఃపరిశీలనకు వెనక్కి పంపింది. గత జనవరి 18న ఇది పరిష్కారమైంది. సుప్రీం కోర్టు కొలీజియం 2022 నవంబర్ 25న దీనిని పరిష్కరించింది. "
అమితేష్ బెనర్జీ, సాక్యసేన్‌లను కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించడానికి సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులు సాహస యాత్రలాగా తిరగొచ్చాయి". ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు. సోమశేఖర్ సుందరేశన్‌ను బొంబా యి హైకోర్టు న్యాయమూర్తిగా 2022 ఫిబ్రవరి 16న కొలీజియం సిఫారసు చేసింది. అదే ఏడాది నవంబర్ 25న ఆ సిఫారసును పునఃపరిశీలించమని ప్రభుత్వం తిప్పి పంపింది. కొలీజియం 2023 జనవరి 18న తమ సిఫారసులను పునరుద్ఘాటించింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా సౌరబ్ కిర్పాల్‌ను నిమించడానికి 2011 నవంబర్ 11న సుప్రీంకోర్టు కొలీజియం ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ ప్రతిపాదనను పునఃపరిశీలించమని ప్రభుత్వం నవంబర్ 25న తిప్పిపంపి ది. సుప్రీంకోర్టు కొలీజియం 2025 జనవరి 18 దాన్ని పునరుద్ఘాటించింది. ప్రభుత్వం నుంచి స్పందనే లేదు. ప్రియమైన పాఠకులారా మీరే న్యాయమూర్తి అయితే ఈ పరిస్థితిలో మీరేం చేస్తారు?




# అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ వేడుకలు

## శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి పంచాహ్నిక బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు ధ్వజారోహణము, అగ్ని ప్రతిష్ట



**జగిత్యాల మే2(ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ వీధిలో వేణుగోపాల స్వామి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన గోపాల స్వామి వారి పంచాహ్నిక బ్రహ్మోత్సవ వేడుకలు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.

బ్రహ్మోత్సవాలు ఐదు రోజులపాటు ఘనంగా కొనసాగనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు నంబి వేణుగోపాల ఆచార్య రెండవ రోజు మంగళవారం ఉదయము భేరీతాడనమ్, దేవత ఆహ్వానము నవగ్రహ హెూమ ఆరంభము, సాయంత్రం ఐదు గంటలకు ధ్వజారోహణం ,అగ్ని ప్రతిష్ట ,హవనము, బలిహరణము నిర్వహించారు. గోధూళిక సుముహూర్తమున స్వామి వారి కళ్యాణం ప్రత్యేక వేదిక పైన ఉత్సవ మూర్తులను ఉంచి అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలను నిర్వహించారు. ప్రతినిత్యం ఉదయం సాయంత్రం తులసి, పుష్ప, కుంకుమార్చనలు, గ్రహచార దోషములు, తొలగడానికి గ్రహ జపాదులు నిర్వహించబడునని నిర్వాహకులు తెలిపారు. వైదిక క్రతువులు యజ్ఞాచార్యులు గోవర్ధనగిరి నవీనా చార్యులు దెప్పట శ్రీమన్నారాయణ చార్యులు, కాందూరి ఆచార్య వర్చీస్, పాంచ జన్య ఆచార్య, నంబి రాంగోపాల్ ఆచార్యులు, సత్యనారాయణ ఆచార్యులు, పార్థసారథి ఆచార్యులు, నృసింహాచార్యులు, విష్ణువర్ధనా చార్యులు, చిలుక ముక్కు సృజనాచార్యులు తో పాటు జన్మంచి భరత్ శర్మ, గోసంగారి అజయ్ శర్మ, గోసంగారి మహాదేవ్ శర్మ, పాలేపు వెంకటేశ్వర శర్మ, సభాపతి సూర్య నారాయణ శర్మ, తిగుళ్ల విషు శర్మ ,పాలెపు చంద్ర శేఖర శర్మ, బండపెల్లి జగన్ శర్మ, కార్యక్రమంలో టీ వి సూర్యం,చిలుకమర్రి మురళి మనోహరాచారి, న్యాయవాది రేపల్లె హరికృష్ణ దంపతులతో పాటు గీత సత్సంగ్ కార్యదర్శి పాంపాటి రవీందర్ దంపతులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదాల వితరణతో పాటు ఆశీర్వచనము చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు నంబి వేణు గోపాల ఆచార్య కళ్యాణ ప్రాశస్త్యం ను వివరించారు.

# వైభవంగా నారసింహుని వసంతోత్సవ వేడుకలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

ధర్మపురి క్షేత్రంలో మంగళ వారం రాత్రి లక్ష్మీనార సింహుని వసంతోత్సవ వేడుకలు వైభ వోపేతంగా జరిగాయి. క్షేత్రంలో నిర్వ హిస్తున్న శ్రీలక్ష్మీనరసింహ నవరాత్రి ఉత్సవాలలో అంతర్భాగంగా దేవస్థానంలోని ప్రధానాలయాలైన శ్రీయోగా నంద, ఉగ్ర నారసింహాల యాలలో మంగళ వారం రాత్రి పల్లవోత్సవం, వసంతోత్సవం, పుష్పోత్సవం, నానావిధ ఫల రసోత్సవాది వేడుకలను సనాతన సాంప్రదాయ వేదోక్త రీతిలో నిర్వహించారు. దేవస్థానం ఏసి,ఇఓ శ్రీనివాస్ సంకటాల మార్గదర్శకత్వంలో, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ రామయ్య, సభ్యుల పర్యవేక్షణలో ప్రధానా లయాల అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, నేరేళ్ళ శ్రీనివాసాచార్య, నరసింహ మూర్తి, వంశీ, విజయ్, అశ్విన్ కుమార్ ఆధ్వర్యంలో ఆస్థాన వేద పండితులు రమేశ శర్మ, ముత్యాల శర్మ, సంతోష్ శర్మ, సంపత్ శర్మ, రాజ గోపాల్ శర్మ, రాత్రి నానావిధ ఫలరసాలతో, సుగంధ ద్రవ్యాలతో, స్వాముల ఉత్సవ మూర్తులను దేవస్థానంలో ప్రత్యేకంగా తీర్చి దిద్దిన వేదికపై ఉంచి, ఉపనిషత్ మంత్రాలతో విధివిధాన అభిషేకాది కార్యక్రమా లను నిర్వహించారు. వనవాసంలో ఉన్న విధంగా, యోగానంద, ఉగ్ర నారసింహ మూర్తులను పల్లవాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సర్వాంగ సుందరంగా అలంకృతుల జేసి, వృక్ష స్వరూపులైన నారసింహ మూర్తులను పూజించారు.




### భక్తిశ్రద్ధలతో హన్మాన్ పావు మండల దీక్షలు

పవిత్ర గోదావరి నదీ తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రం మంగళ వారం హన్మాన్ భక్తజ నంతో నిండి పోయింది. వైశాఖ కృష్ణ దశమి మే 14వ తేదీన నిర్వహించనున్న ఆంజనేయ జయంతి వరకూ 11రోజులు రోజుల పాటు హన్మాన్ పావు మండల దీక్షలు స్వీకరించడానికి సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్త, యాత్రికజనం భగవన్నామ స్మరణలతో, జయజయ ధ్వనాలతో క్షేత్రంలో భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. ఉదయాత్పూర్వం నుండే దూర ప్రాంతాలనుండి ప్రయి వేటు వాహనాలు, బస్సులలో క్షేత్రానికి చేరుకున్న భక్తులు, పవిత్ర గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, దేవస్థానంకు నూతన దీక్షా వస్త్రాలతో చేరుకున్నారు.

విశేషించి దేవస్థానంలోని ప్రసన్నాంజనేయ మందిర ప్రాంగణాన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఒద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్ ఆధ్వర్యంలో హన్మాన్ భక్తులు మాల ధారణం, మంత్రోపదేశాలను పొందారు. అనంతరం స్వామి ప్రత్యేక పూజాది కాలాలలో పాల్గొన్నారు.

మండల దీక్షలు తీసుకున్న హన్మాన్ దీక్షాపరులైన భక్తులు, ఇదివరకే మండల, అర్ధ మండల దీక్షలు స్వీక రించిన భక్తులతో ఆంజనేయ ఆలయ ప్రాంగణం భక్తజన సమ్మర్దమైంది. నరసింహ నవరాత్రి వేడుకలలో అంతర్భాగమూ, అపురూప చందనోత్సవ కార్య క్రమం మంగళ వారం నిర్వహించిన క్రమంలో, పెద్ద సంఖ్యలో భక్తులు దేవ స్థానానికి విచ్చేశారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ శర్మ. ఆలయ అర్చకులు వొద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్ లు ప్రసన్నాంజనేయు నికి ప్రత్యేక అభిషేకాలు నిత్యవిధి పూజలు, అర్చనలు గావించారు. పునరుద్దరణ కమిటీ చైర్మన్ రామయ్య కమిటీ సభ్యులు గందె పద్మ శ్రీనివాస్, అక్కనపల్లి సురేందర్, చుక్క రవి, స్తంభంకాడి మహేష్, ఇనగంటి రమా వెంకటేశ్వర రావు, గునిశెట్టి రవీందర్, పల్లెర్ల సురేంధర్, గుంపుల రమేష్, వేముల నరేష్, సంగెం సురేష్, సిబ్బంది, కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# యాదాద్రిలో నారసింహ జయంతి

**మొదటి పేజీ తరువాయి..**

లక్ష్మీనరసింహ స్వామి జయంత్యుత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. గురువారం వరకు మూడు రోజుల పాటు జరిగే వేడుకలకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. యంత్యుత్సవాల్లో భాగంగా సాయంత్రం 6:00 గంటలకు అంకురార్పణ, రుత్విగ్వరణం, హవనం నిర్వహించి గరుడ వాహనంపై పరవాసుదేవ అలంకార సేవను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 2 నుంచి 4 వరకు సుదర్శన నారసింహహోమం, నిత్య, శాశ్వత తిరు కల్యాణోత్సవాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రధానాలయంలోని ఉత్తర రాజగోపురం వెలుపలి ప్రాకార మండపంలో యాగశాల ఏర్పాటు చేశారు. 3న 9 గంటలకు నిత్యమూలమంత్ర హవనం, కాళీయ మర్ధన అలంకార సేవలో స్వామివారిని తిరుమాఢవీధుల్లో ఊరేగించనున్నారు. 10:30 గంటలకు లక్ష పుష్పార్చనలు నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు నృసింహ మూలమంత్ర హవనం, హనుమంత వాహనంపై రామావతారం అలంకార సేవ ఉంటుంది. 4న 7 గంటలకు మూలమన్త్ర హవనం, ఉదయం 9.00 గంటల నుంచి 9.30 గంటల వరకు పూర్ణాహుతి అనంతరం సహస్ర కలశాభిషేకం, సాయంత్రం 7 గంటలకు నృసింహ జయంతి, నృసింహ ఆవిర్భావం, మహానివేదన, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించనున్నారు.

# రాహుల్‌కు దక్కని ఊరట

**మొదటి పేజీ తరువాయి..**

30 రోజుల గడువు ఇచ్చింది. అప్పటి వరకు బెయిల్ మంజూరు చేసింది. ఆ తర్వాత రాహుల్‌పై ఎంపీగా అనర్హత వేటు వేస్తూ లోక్‌సభ సచివాలయం నిర్ణయం తీసుకుంది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం... పార్లమెంటు సభ్యులు ఏదైనా కేసులో దోషిగా తేలి.. కనీసం రెండేళ్ల శిక్ష పడితే అనర్హతకు గురవుతారని గుర్తు చేసింది. అనంతరం రాహుల్ గాంధీ సూరత్ సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. రెండేళ్ల జైలు శిక్షను నిలుపుదల చేయాలని.. తనను దోషిగా తేలుస్తూ ఇచ్చిన తీర్పును సైతం నిలిపివేయాలంటూ రాహుల్ గాంధీ రెండు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఏప్రిల్ 3న విచారణ చేపట్టిన కోర్టు.. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. తదుపరి విచారణలో భాగంగా ఏప్రిల్ 13న ఇరు పక్షాల వాదనలు విని 20న తీర్పు వెలువరించింది. దీనిపై రాహుల్ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు.

## 10 నుంచి తెలంగాణలో
# ఎంసెట్ పరీక్షలు

### పక్కాగా ఏర్పాట్లు చేస్తున్న ఉన్నత విద్యామండలి
### ఆలస్యం కాకుండా చూసుకోవాలన్న చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్,మే2(ప్రజా మంటలు) :** మొదటిసారి తెలంగాణలో ఎంసెట్‌కు 3 లక్షల 20 వేల అప్లికేషన్లు వచ్చాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి వెల్లడించారు. మే 10 నుంచి తెలంగాణలో జరగనున్న ఎంసెట్ పరీక్షల



నేపథ్యంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.... రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 8 ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే 6 ఎంట్రెన్స్ ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల చేశామని ఆయన చెప్పారు. పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 137 సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగా తెలంగాణలో 104, ఏపీలో 34 సెంటర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సారి ప్రతి సెంటర్లో సిట్టింగ్ అబ్జర్వర్స్ ఉంటారని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు నిర్ణీత సమయంలోగా ఎగ్జామ్ సెంటర్ కు చేరుకోవాలని లింబాద్రి సూచించారు. సమయానికి ఎగ్జామ్ సెంటర్ కు చేరుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు తల్లిదండ్రుల మీద ఉందన్న ఆయన... ఒక్క క్షణం లేట్ అయినా పరీక్షా హాల్ లోకి అనుమతి ఉండదని తేల్చి చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఎగ్జామ్ సెంటర్ నిర్వహకులు చూసుకోవాలని ఆదేశించారు.

ఈ సారి ఎడ్ సెట్ ఒకే రోజు సెషన్‌లో పరీక్షలు నిర్వహిస్తున్నా మని చెప్పారు. ప్రైవేటు యూనివర్శిటీ బిల్లు ప్రాసెస్‌లో ఉందన్న లింబాద్రి.. అనుమతి వస్తేనే యూనివర్సిటీగా అది చెల్లుబాటు అవుతుందన్నారు. లేకపోతే అది కాలేజీగానే పరిగణించబడుతుందని తెలిపారు. ఎగ్జామ్ సెంటర్ ఉన్న రూట్లో ఎక్కువ బస్సులు నడపాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ను కోరామని ఆయన స్పష్టం చేశారు.

# గీతన్నలకు శుభవార్త



### కల్లుగీతకార్మికులకు జీవితబీమా
### ప్రమాదవశాత్తు మరణిస్తే 5లక్షల పరిహారం
### విధివిధానాలు ఖరారు చేయాలని ఆదేశాలు
### మంత్రులతో సమీక్షించిన సిఎం కెసిఆర్

**హైదరాబాద్,మే2,(ప్రజా మంటలు) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుబీమా అమలు చేస్తున్న తరహాలో గీత కార్మికులకు సైతం 'గీత కార్మికుల బీమా'ను అమలు చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. కల్లు గీసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో మృతుడి కుటుంబానికి రూ.5లక్షల బీమా సాయాన్ని నేరుగా ఖాతాలో జమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం కేసీఆర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌ను, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును సీఎం ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కల్లుగీత సందర్భంగా ప్రమాదవశాత్తు జారిపడి ప్రాణాలు కోల్పోతున్న దురదృష్ట సంఘటనలు జరుగుతుంటాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఊహించని దురదృష్టకర సందర్భాల్లో మరణించిన కల్లుగీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. ఇప్పటికే ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నా బాధితులకు అందడంలో ఆలస్యమవుతున్నదన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతన్నల కుటుంబాల కోసం అమలు చేస్తున్న రైతుబీమా తరహాలోనే, కల్లుగీతను వృత్తిగా కొనసాగిస్తున్న గౌడన్నల కుటుంబాలకు వారం రోజుల్లోనే బీమా నగదు అందేలా ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం అన్నారు. ఇందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని మంత్రులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సీఎం ఆదేశాలు జారీ చేశారు.

# అంతర్జాతీయస్థాయిలో జూపార్క్ అభివృద్ధి

### రాష్ట్రంలోని మిగతా జూపార్కుల అభివృద్ధి: పాలకమండలి సమావేశంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**హైదరాబాద్,మే2,(ప్రజా మంటలు) :** అరవై వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ నెహ్రూ జూపార్క్‌ను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిద్దాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. అటవీశాఖ మంత్రి ఆధ్వర్యంలో జపాట్ పాలక మండలి సమావేశం అరణ్య భవన్‌లో జరిగింది. నెహ్రూ జూపార్క్‌తో పాటు రాష్ట్రంలో ఉన్న మిగతా జంతు ప్రదర్శనశాలలను మరింత అభివృద్ధి చేయాలని, పర్యావరణ హిత కార్యక్రమాలతో సందర్శకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సమావేశంలో నిర్ణయించారు. కాకతీయ జూ పార్క్ (హనుమకొండ), పిల్లలమర్రి మినీజూ పార్క్ (మహబూబ్‌నగర్), లోయర్ మానేరు డీర్ పార్క్ (కరీంనగర్), కిన్నెరసాని డీర్ పార్క్ (పాల్వంచ) జంతు సంరక్షణ- ప్రదర్శన చర్యలు, కేబీఆర్, మృగవని, మహవీర్ హరిణ వనస్థలి, ఇతర అర్బన్ ఫారెస్ట్ పార్కుల్లో సౌకర్యాల కల్పనపై సమావేశంలో చర్చించారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నెహ్రూ జూ పార్క్‌లో సౌకర్యాలను మెరుగు పరచాలని, వన్యప్రాణుల ఆవాసాలను మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దడం, ఇంకా ఆకర్షణీయమైన జంతువులను దిగుమతి చేసుకోవటం, పులి, సింహాల ఎన్ క్లోజర్లను గ్లాస్ పార్టీషన్‌తో అతిదగ్గర నుంచి చూసే ఏర్పాటు, సందర్శకులకు మరిన్ని సౌకర్యాలు, పర్యావరణ విజ్ఞాన కేంద్రం ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. నెహ్రూ జూ పార్క్‌లో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, మరింత వృద్ధికి అవకాశాలపై క్యూరేటర్ ప్రశాంత్ పాటిల్ ప్రజంటేషన్ ఇచ్చారు. నిపుణుల సూచనలతో వీలైనంత



త్వరగా అమలుకు చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ అనుమతితో హైదరాబాద్‌తో పాటు అన్ని జూపార్కులు, నేషనల్ పార్క్‌లను, అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లను పర్యావరణ హితంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్, హెచ్ఓఓఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు.

పెరిగిన యాజమాన్య ఖర్చులను దృష్టిలో పెట్టుకుని నెహ్రూ జూ పార్క్ ఎంట్రీ ఛార్జీలను నామమాత్రంగా పెంచేందకు పాలక మండలి ఆమోదం తెలిపింది. ఇకపై వారం రోజుల్లో పెద్దలకు రూ.70, సెలవు రోజుల్లో రూ.80, పిల్లలకు రూ.45, సెలవు రోజుల్లో రూ.55 రుసుముగా నిర్ణయించారు. జంతువులను దత్తత తీసుకుని, నిర్వహణ వ్యయాన్ని విరాళంగా ఇచ్చే సదుపాయాన్ని మరింతగా విస్తరించాలని పాలకమండలి తీర్మానించింది. మీరాలం ట్యాంక్ నుంచి జూ పార్క్ లోకి వచ్చే నీటిని నియంత్రించడం, మిషన్ భగీరథ ద్వారా జంతువులకు తాగునీటి వసతిని సంబంధిత శాఖ అధికారులతో చర్చించాలని నిర్ణయించారు. సమావేశంలో జూ పార్క్ డైరెక్టర్ వినయ్ కుమార్, ఓఎస్డీ శంకరణ్, జపాట్ పాలకమండలి సభ్యులు, వివిధ జూ పార్క్ లు, జాతీయ పార్కుల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతకు అభయ యాప్

### కొత్తగా రూపొందించిన జిల్లా ఎస్పీ అఖిల్
### అభినందిస్తూ..ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల,మే2,(ప్రజా మంటలు) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రయాణికుల భద్రత కోసం ఆ జిల్లా ఎస్పీ



అఖిల్ మహాజన్ వినూత్న ఆలోచన చేశారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణం కోసం ప్రత్యేకంగా 'అభయ' యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. మై టాక్సీ సేఫ్ అనే ట్యాగ్‌లైన్‌తో ఉండే ఈ 'అభయ' యాప్ ప్రయాణికుల రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. రాష్ట్రంలో ప్రయాణికుల భద్రత కోసం తీసుకొచ్చిన తొలి యాప్‌గా అభయ యాప్‌కు గుర్తింపు దక్కింది. సిరిసిల్లలోని మినీ స్టేడియంలో జరిగిన జిల్లా పోలీస్ క్రీడల ముగింపు కార్యక్రమంలో ఈ అభయ యాప్‌ను మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. జిల్లాలోని ఆటో రిక్షాలు, క్యాబ్‌లలో ప్రయాణికులకు మరింత భద్రత, సౌకర్యాలను కల్పించడం కోసం క్యూ అర్ కోడ్‌ను అమల్లోకి తీసుకువచ్చిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను, పోలీస్ యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. జిల్లాలోని ఆటోలు, క్యాబ్‌ల యాజమానుల నుంచి అవసరమైన డాక్యుమెంట్లు, సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసి క్యూ ఆర్ కోడ్ రూపంలో తీసుకొచ్చారు. ప్రయాణికులు ఆటో లేదా క్యాబ్‌లోని క్యూ అర్ కోడ్‌ను స్కాన్ చేసినప్పుడు డ్రైవర్ ఫోటో వివరాలతో పాటుగా వాహనానికి సంబంధించిన వివరాలు వస్తాయి. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్ట్స్, ఎమర్జెన్సీ కంప్లెయింట్, రేటింగ్ అనే మూడు రకాల ఆప్షన్‌లు కనిపిస్తాయి. ప్రయాణికులు సురక్షితం కాదనే పరిస్థితిని ఎదుర్కొం టున్నప్పుడు కాల్ లేదా టెక్ట్స్ రూపంలో ఫిర్యాదు చేస్తే వాళ్లు ప్రయాణిస్తున్న వాహనం లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు వెళ్తుంది. వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందజేస్తారు.

డ్రైవర్ అసభ్యకర ప్రవర్తన, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హిట్ అండ్ రన్ చేసిన సందర్భాల్లో అభయ యాప్ ద్వారా కంప్లెయింట్ చేయవచ్చు. అందుకే ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరడానికి ఈ యాప్ తోడ్పడుతుంది.




# పోలీసు కళాబృందంచే అవగాహన కార్యక్రమం

**గొల్లపల్లి మే 02 (ప్రజామంటలు):** జిల్లా ఎస్పీ ఏ. భాస్కర్ ఆదేశాల మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ దత్తాద్రి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా పోలీస్ కళాబృందం కళాకారుల చేత రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం పైన పాటలు పాడుతూ



ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు చైతన్యపరిచే విధంగా అవేర్నెస్ కల్పించారు. 100 డైల్, షీ టీం, ఫేక్ న్యూస్, రోడ్డు ప్రమాదాలపై అనేక పోలీస్ చట్టాల పైన పోలీస్ కళాబృందం పాటలతో చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ. నర్సింగరావు, వేణు, లక్ష్మణ్, తిరుపతి, పోలీసు సిబ్బంది, పోలీస్ కళాబృందం, సభ్యులు పాల్గొన్నారు.

# ఆక్రమణ నిర్మాణాలను తొలగించాలని వినతి పత్రం

**కోరుట్ల టౌన్ మే 02 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణం లోని సర్వే నెంబర్ 1356కు ఆనుకొని ఉన్న 33 ఫీట్ల ఆది రాస్తాకు సంబంధించి హద్దుల గురించి



తహసీల్దార్ కు మరియు మున్సిపల్ కమీషనర్ కు ఎక్కల్ దేవి భగీర్త్, ఎక్కల్ దేవి ప్రభాకర్ లు దరఖాస్తు చేసుకొన్నారు. వివరాల్లోకి వెళితే సర్వే నం. 1356 లో గల 33 ఫీట్ల ఆది రాస్తాలో తహసీల్దార్ కార్యాలయం నుండి హద్దులు గుర్తించారని కానీ 8 ఫీట్ల రోడ్ ఆక్రమించుకొని నిర్మాణాలను నిర్మించారని అట్టి నిర్మాణాలను తొలగించి 33 ఫీట్ల రోడ్ ఉండేలా చూడాలని వినతి పత్రం సమర్పించారు.

## కారోబార్‌ల అధ్యక్షులుగా అల్లూరి అంజయ్య

**గొల్లపల్లి మే 02 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో ధర్మపురి నియోజకవర్గం కారోబార్ ల ఎన్నికల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అల్లూరి అంజయ్య అధ్యక్షులుగా, కట్ట గంగారాం, కొత్తపల్లి సత్తయ్య గౌరవాధ్యక్షులుగా, తోట సురేష్, మాచర్ల స్వామి



ఉపాధ్యక్షులుగా పంబాల సతీష్, కార్యదర్శి బర్రె వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా ఎండి నైజాం, సాతల్ల మహేష్, కత్తి తిరుపతి, నరేష్ కార్యవర్గ సభ్యులుగా కోండ్ర భీమేష్, ఇంజాపూర్ మల్లేష్, కుమార్, జక్కుల నరేష్ సలహాదారులుగా ఎన్నుకున్నారు.

# వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలలో 'పవిత్ర' నృత్య ప్రదర్శన

**ప్రశంసించిన నంబి వేణుగోపాలాచార్య కౌశిక, ఎస్. రాజేందర్ శర్మ**

**శాతవాహన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం**

**జగిత్యాల మే 02 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణములోని వేణుగోపాల స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో నృత్య ప్రదర్శన చేసి శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య







కౌశిక, సిరిసిల్ల రాజేందర్ శర్మ, పలువురితో ప్రశంసలు అందుకొని, సన్మానించబడిన శాతవాహన యు.పి.ఎస్. వాణి నగర్, జగిత్యాలలో 5 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని "మారుత పవిత్ర". ఈ సందర్భంగా పవిత్ర ను ప్రశంసించిన పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్. వి. ప్రభాకర్ రావు, డైరెక్టర్లు వనమాల గంగాధర్, రజని, ప్రిన్సిపాల్ గుండేటి గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసన్న, ఉపాధ్యాయ బృందం ఎం. లిఖిత, సి.హెచ్. తరుణి, ఎస్. అరుణ, కే. పద్మ, కే. లహరి, జి. మమత, నృత్య శిక్షకురాలు శ్వేత మరియు పవిత్ర కుటంబ సభ్యులు.

# అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను తక్షణమే సస్పెండ్ చేయాలి

**జనగామ మే 02 (ప్రజామంటలు):** దళితులను దోపిడి చేసిన ఎమ్మెల్యేలను తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని ఎం.ఎస్.పి. రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేశ్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగలు డిమాండ్ చేశారు. జనగామ జిల్లా (స్టే) ఘనపూర్ నియోజక వర్గ కేంద్రంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు దళిత బంధులో బి.ఆర్.ఎస్. ఎమ్మెల్యేల అవినీతి, స్వయంగా ముఖ్యమంత్రే దళిత బందులో అవినీతి జరిగిందని ప్రకటించిన నేపథ్యంలో ఈకేసును హైకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ జరపాలని, 2, 3 లక్షలు తీసుకున్న ఎమ్మెల్యేల మీద క్రిమినల్ కేసులు నమోదు చేసి తక్షణమే బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, అర్హులైన దళితులందరికీ న్యాయం చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పించి నిరసన నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ దీక్షలకు ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్. జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరై దీక్షలను ప్రారంభించారు. నియోజకవర్గ పరిధిలో జరిగిన ఈనిరసన దీక్షకు ఎంఎస్పి మండల ఇన్చార్జ్ గోవిందు ఈసాక్ మాదిగ అధ్యక్షత వహించగా, వారు పాల్గొని మాట్లాడుతూ.... అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేను శిక్షించకుండా వెనుకేసుకురావడం వెనుక కేసీఆర్ ఉద్దేశం ఏమిటనీ? లంచం తీసుకొని ఎసిబికి చిక్కిన ఉద్యోగస్తులను మొదటి నేరమని శిక్షించకుండా వదిలేస్తారా ? హత్యలకు, నేరాలకు పాల్పడే వారిని మొదటి తప్పు అని శిక్షించకుండా వదిలేయరు కదా? మరి దళిత పేద వర్గాలను దోపిడీ చేసిన వారిని శిక్షించాల్సిన బాధ్యత ఉన్నదని అన్నారు. పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే కేసీఆర్



ప్రభుత్వమే అవినీతి ప్రభుత్వమని దళిత సమాజం భావిస్తుందని అన్నారు. ఎన్నో సంఘటలను సుమోటోగా స్వీకరిస్తున్న హైకోర్టు దళిత బంధులో ఎమ్మెల్యేల అవినీతి ముఖ్యమంత్రి అంగీకరించినందున ఈ కేసును కూడా సుమోటోగా స్వీకరించాలని గుర్తు చేశారు. కేసీఆర్ అవినీతి ఎమ్మెల్యేలను కాపాడుకునే యత్నం చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర గవర్నర్ తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎమ్మెల్యేల చిట్టాను తెప్పించుకోవాలని అన్నారు. దళిత బంధులో ఎమ్మెల్యేలు తీసుకున్న డబ్బులను తిరిగి లబ్ధిదారులకు ఇప్పించాలని, అవినీతి లేకుండా దళిత బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల చిట్టా బయటపెట్టేంత వరకు పోరాటం ఆగదని, నేటి నుండి మే 9 వరకు అన్ని నియోజకవర్గాల్లో నిరాహారదీక్షలు, నిరసనలు కొనసాగుతాయని, మే 10 న వేలాది మందితో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లను దిగ్బంధం చేస్తామని, హెచ్చరించారు. కెసిఆర్ ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులకు న్యాయం జరిగేలా, దోపిడీ చేసిన ఎమ్మెల్యేల లిస్టు బహిర్గతం చేసేలా కోవాలని లేకపోతే దళిత, పీడిత వర్గాలను ఏకం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈదీక్ష కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జనగామ జిల్లా నాయకులు కొడిదేటి కుమార్ మాదిగ, జేరిపోతుల సుధాకర్ మాదిగ, సందేన రవీందర్ మాదిగ, నియోజకవర్గ బాధ్యులు చాడ ఏలియా మాదిగ, నలిమెల నాగరాజు మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు గద్దం అంజయ్య, వివిధ మండలాల మహాజన సోషలిస్ట్ పార్టీ, నాయకులు, బొడ్డు శాంతి సాగర్ మాదిగ, తాళ్లపల్లి ఎల్లయ్య మాదిగ, గాదే శ్రీధర్ మాదిగ, గుర్రం నవీన్ మాదిగ, కొట్టే కళ్యాణ్ మాదిగ, చిలుక రాజు మాదిగ, మేడ స్వామి మాదిగ, తోకల సమ్మయ్య మాదిగ, చింత ఎల్లయ్య మాదిగ, దండు రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కేతిరి సాయి రెడ్డి విగ్రహావిష్కరణ

- **ప్రజల మనసుల్లో నేటికీ సాయిరెడ్డి సజీవుడు**

**హుజురాబాద్ మే 02 (ప్రజామంటలు):** కేతిరి సాయి రెడ్డి మన మధ్య ప్రస్తుతం లేకపోయినా ప్రజల మనసుల్లో నేటికీ సజీవుడైనని విగ్రహావిష్కరణ సభలో పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయం ముందు హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కేతిరి సాయి రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆయన అభిమానుల కోలాహలం మధ్య శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేసిన పనులు నేటికీ గ్రామాలలో కనపడుతున్నాయని అన్నారు. ఆయన కుమారుడికి రాజకీయాల్లో అవకాశం రావాలని అన్నారు. హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కేతిరి సాయి రెడ్డి రాజకీయాల్లో ప్రతిభావంతమైన నాయకుడని ఆయన మన మధ్య లేకపోవడం దుఃఖించదగిన విషయమైనప్పటికీ ఆయన సేవలు నేటికీ కనపడుతున్నాయని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు అన్నారు. ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్ గా, బ్లాక్ ప్రెసిడెంట్ గా, సర్పంచ్ గా ఏ పదవిలో ఉన్నప్పటికీ ఆ పదవికి న్యాయం చేసిన వ్యక్తి కేతరి సాయి రెడ్డి అని





రెడ్డి మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ చేతుల మీదుగా జరిగింది. అనంతరం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్ లో బహిరంగ సభ జరిగింది. హుజురాబాద్ నియోజకవర్గంలో కేతిరీ సాయి రెడ్డికి ప్రత్యేక స్థానం ఉందని, నేటి యువతరం నాయకులు ఆయన ఆశయాలను కొనసాగించాలని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తాను పుట్టక ముందు నుంచే సాయి రెడ్డి రాజకీయాల్లో ఉన్నారని ఆయన నుండి రాజకీయ నాయకులు ఎన్నో నేర్చుకోవాల్సి నవి ఉన్నాయని అన్నారు. ఆ కాలంలో సాయి అన్నారు. సాయి రెడ్డి మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన కుమారుడు రాజా ప్రతాపరెడ్డికి రాబోయే కాలంలో రాజకీయాల్లో అవకాశం ఇవ్వాలని ఆయన అన్నారు. ఆయన విగ్రహం హుజురాబాద్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, హుజురాబాద్ ఎంపీపీ ఇరుమళ్ళ రాణి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, హుజురాబాద్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, టి రాజేశ్వరరావు పొనగంటి మల్లయ్య, చోల్లేటి కిషన్ రెడ్డి, పోరెడ్డి శంతన్ రెడ్డి కౌరు సుగుణాకర్ రెడ్డి, గందె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో

# గెలుపొందిన అల్లునూర్ జట్టు

- **బహుమతులు అందించిన ఇందుర్తి ఎంపీటీసీ అందె స్వప్న,**
- **సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ.**

**చిగురుమామిడి మే 02 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి, ఓగులాపూర్ గ్రామాల మధ్యలో గల క్రికెట్ గ్రౌండ్ లో ఐ.వో.సి. టోర్నమెంట్ నిర్వాహకులు గత నెల రోజులుగా నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం రోజు ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఇందుర్తి, ఓగులాపూర్, అల్లునూర్ జట్లు పోటీ పడగా అల్లునూర్ జట్టు విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం గెలుపొందిన అల్లునూర్ క్రీడాకారులకు విన్నర్ కప్ ను ఇందుర్తి ఎంపీటీసీ అందె స్వప్న అందజేయగా రన్నర్ గా నిలిచిన ఇందుర్తి, ఓగులాపూర్ క్రీడాకారులకు రన్నర్ కప్ ను సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ అందజేశారు. విన్నర్ మ్యాచ్ కు ప్రైజ్ మనీ క్రింద పదివేల రూపాయలను లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జర్నలిస్ట్ గాదె రఘునాథరెడ్డి అల్లునూర్ టీమ్ కు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద అజయ్ కు మెమోంటో ను సీపీఐ మండల సహాయ కార్యదర్శి అందె చిన్న స్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ స్వప్న, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సదాశివ మాట్లాడుతూ.... గత నెల రోజులుగా కరీంనగర్ డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన మేనేజ్మెంట్ క్రీడాకారులకు అభినందనలు అని క్రీడారంగంలో ఏ ఆటలో నైనా గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు మరింత ముందుకు వెళ్లాలని, ఓటమి చెందిన వారు గెలుపును స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గెలుపు కోసం కృషి చేయాలని, క్రీడలు స్నేహపూరిత వాతావరణంలో జరగాలని, క్రీడాకారులు తమ దేహదారుఢ్యాన్ని పెంపొందించు కోవాలని,క్రీడల్లో తమ నైపుణ్యతను ప్రదర్శించాలని భవిష్యత్ క్రీడాకారులకు ఆదర్శంగా ఉండాలని స్వప్న, సదాశివ క్రీడాకారులకు సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి నెల రోజులు అనేక మ్యాచ్ లు





నిర్వహించడం అభినందనీయమని వారికి స్వప్న, సదాశివ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, ఐ.వో.సి. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గట్టు మహర్షి, అందె పవన్, ప్రదీప్, లడ్డు, టింకు, హరీష్ లతో పాటు బూడిద కుమార్, జెమిని, ప్రకాష్ వివిధ గ్రామాల ప్లేయర్స్ పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**జగిత్యాల మే 02 (ప్రజామంటలు):** విద్యుత్ భద్రతా వారోత్సవాలు తేదీ 01-05-2023 నుండి 07-05-2023 విద్యుత్ ప్రమాదాల నివారణకు సూచనల వాల్ పోస్టర్ ను మంగళవారం డిస్ట్రిక్ట్ కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో సత్యనారాయణ, ఎస్ ఈ, గం గారాం, డిఈ, టెక్నికల్, నగేష్ కుమార్, ఏడిఈ, టెక్నికల్, జిటి వెంకటేశ్వర్లు, ఏడిఈ, కమర్షియల్ పాల్గొన్నారు.



# కారోబార్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కోరుట్ల మే 02 (ప్రజామంటలు):** కోరుట్ల మండల కారోబార్ యూనియన్ నూతన కార్యావర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యవర్గంలో గౌరవ అధ్యక్షునిగా ఆరె లక్ష్మి నారాయణ, కోరట్ల మండల అధ్యక్షునిగా వనతడుపుల అనీల్ కుమార్ ను ఉపాధ్యక్షులుగా భీమానాతి రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా అచ్చ ప్రమోద్, కోశాధికారిగా గొర్రె అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన అనిల్ కుమార్ మాట్లాడుతూ.... సంఘ అభివృద్ధికి పాటుపాడుతానని, సంఘ సమస్యలను సభ్యుల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.



# విద్యుత్ భద్రతా పొదుపు సూచనల పోస్టర్ ఆవిష్కరణ

**విద్యుత్ చాలా విలువైనది**

**పొదుపుగా వినియోగించుకుందాం - ఏడిఈ రాజు**

**భీమదేవరపల్లి మే 02 (ప్రజామంటలు):** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు మే 1 నుండి 7



వరకు జరగనున్నాయి. వీటికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ భీమదేవరపల్లి సబ్ డివిజన్ లో ఏడిఈ కే. రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ%. విద్యుత్ చాలా విలువైనది. పొదుపుగా వినియోగించుకుందాం, నేటి విద్యుత్ ఆదా, రేపటి విద్యుత్ మిగులు అనే నినాదంతో అందరూ విద్యుత్ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే తప్పకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ శిరీష్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ లు సామ్యూల్, సంపత్ లైన్మెన్లు, జేఎల్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కార్మికులను సన్మానించిన ఎమ్మెల్సీ బండ ప్రకాశ్

**సికింద్రాబాద్ మే 02 (ప్రజామంటలు):** వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురు కార్మికులను తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ



ప్రకాశ్ సన్మానించారు. మేడే ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... సమాజంలోని అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో బీ.ఎస్.ఎన్.ఎల్. ఉత్తమ కార్మిక నాయకుడు పొట్లకాయల వెంకటేశ్వర ముదిరాజ్, ప్రభాకర్, రవికాంత్, డి.బాలకృష్ణ, రామోజీ, నర్సింగ్ రావు, రామకృష్ణ, పృథ్వీరాజ్ లు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఆత్మీయ బహిరంగ సభను విజయవంతం చేయండి

**భీమదేవరపల్లి మే 02 (ప్రజామంటలు):** పీ.వీ. స్వగ్రామం వంగరలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ నెల 5 న, హుస్నాబాద్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆత్మీయ బహిరంగ సభ



వేదికకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా జన సమీకరణ అంశంపై మాట్లాడేందుకు వంగర, రంగయ్యపల్లి గ్రామాల పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జీలు మాజీ ఎంపీపీ సంగ సంపత్, నవాబ్ పాషా మాట్లాడుతూ కేటీఆర్ సమావేశానికి 200 కు పైగా కార్యకర్తలు పాల్గొనేలా కార్యాచరణ రూపొందించామని, ఆత్మీయ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆలూరి రజిత గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ నల్లగోని రాజు, ఎంపీటీసీ కౌసల్య వీరారెడ్డి, కందే రమేష్, సుధాకర్, ఎనుక రాములు, కాల్వ సంపత్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోధకాలు వ్యాధి వైకల్యం, నియంత్రణ కార్యక్రమం

**జనగామ మే 02 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం బోధకాలు వ్యాధి వైకల్యం నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రోగ్రాం



అధికారి డా. కరుణాకర్ రాజు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి జాగ్రత్తలు పాటించాలని, బోదకాలు వ్యాధిగ్రస్తులు, వ్యాధికి గురైన ప్రాంతంలో ఇన్ఫెక్షన్ రాకుండా తరచుగా సబ్బుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. జిల్లా మాస్ మీడియా అధికారి ప్రభాకర్ బోదకాలు వ్యాధి లక్షణాలు, నియంత్రణ పద్ధతులను సవివరం గా తెలిపారు. కార్యక్రమంలో పట్టణంలోని 20 మంది బోదకాలు వ్యాధిగ్రస్తులకు వినియోగ వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. శ్రీ విద్య, డా. మౌనిక, సామాజిక ఆరోగ్య అధికారి రహమాన్,సబ్ యూనిట్ అధికారి రవీందర్, సిబ్బంది లావణ్య, సుమలత, అనిత, మంగ స్వప్న, రాజకుమారి పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ సజావుగా జరగాలి

**శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి దయాకర్ రావు**

**కొడకండ్ల మే 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల గ్రామంలో రెండవ విడత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర



పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ జరుగుతున్న తీరుని మంత్రి పరిశీలించారు. శిక్షణలో ఏవైనా సమస్స్లున్నాయా? అంటూ ఆరా తీశారు. కుట్టు శిక్షణకు హాజరవుతున్న పట్టికను పరిశీలించారు. శిక్షణార్థులు అంతా వస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. శిక్షణ పొందుతున్న మహిళలతో కొద్దిసేపు మాట్లాడారు. మొదటి విడత శిక్షణ దిగ్విజయంగా పూర్తైనందున రెండో విడత శిక్ణను కూడా అదే విధంగా పూర్తి చేయాలని, శిక్షణ పొందుతున్న వారంతా క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా

# విద్యుత్ ప్రమాదాల నివారణ

◆ **విద్యుత్ పొదుపు పై గోడ పత్రిక ఆవిష్కరణ**

**జనగామ మే 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలక్టర్ ఛాంబర్ లో విద్యుత్ సూపర్డెంట్ ఇంజనీర్ వేణుమాధవ్, సంబంధిత సిబ్బందితో కలిసి విద్యుత్ భద్రత పొదుపు లపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోడ పత్రిక, మినీ బుక్లెట్, కరపత్రాలను జిల్లా కలక్టర్ సి.హెచ్. శివలింగయ్య మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ.... ప్రస్తుతము విద్యుత్ వినియోగం అధికంగా అయినందున దాని యొక్క ప్రాముఖ్యత అంశాలపై ఏర్పాటు చేసిన గోడ పత్రికను విడుదల చేయడం ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా విద్యుత్ ప్రమాదాల నివారణ కు సంబంధించి అధిక శాతం విద్యుత్ సిబ్బంది రైతులకు గృహ వినియోగదారులకు పశువులకు ప్రమాదాల బారిన పడి మరణించడం జరుగుతుందని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అంశాలపై వారికి అవగాహన కల్పిస్తే ప్రమాదాల నివారణ చేయవచ్చని అన్నారు. విద్యుత్తు సంబంధించి మరమ్మత్తులు చేసే సమయంలో లైన్మెన్ లైన్ క్లియర్ ఫామ్ లో నమోదు చేసి సరియైన పద్ధతిలో ఎర్త్ క్లియర్ చేసి సబ్ స్టేషన్ లో సంబంధించిన సిబ్బందికి తెలియపరచి విధులు నిర్వహించాలని విధులు ముగించిన తర్వాత లైన్ క్లియర్ సర్టిఫికెట్ను క్లియర్ చేయాలని అన్నారు. రైతులు తమ పంటలను అడవి జంతువుల నుండి రక్షించుకోవడానికి కరెంటు ఫినిషింగ్ వైర్లు బిగించడం ద్వారా అవి మరణించడమే కాకుండా కొన్ని కొన్ని సందర్భాలలో అటుగా వెళ్లిన ఇతరులు కూడా కరెంటు షాకుల బారినపడి చనిపోవడం జరుగుతుందని అన్నారు. కావున ఎట్టి పరిస్థితులలో విద్యుత్ ఫినిషింగ్ వైర్లు వేయరాదని తెలియపరిచారు, జె వైర్లు మోటారు వైర్లు పశువులను



విద్యుత్తు వైర్ల వైపు వెళ్ళనివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరెంటు ద్వారా చాపల వేట చేయడం వల్ల చాపలు చనిపోవడం మనుషులు చనిపోవడం జరుగుతుందని అన్నారు. గృహ వినియోగదారులు గృహాలకు వినియోగించే విద్యుత్తులో నాణ్యమైన వైర్లను వినియోగించాలన్నారు, ఇండ్లలో జరిగే విద్యుత్ పనులలో ప్రతి వస్తువులో టెస్టర్ ద్వారా విద్యుత్ ఉందో లేదో తెలుసుకొని పనులు ప్రారంభించాలని తెలిపారు. ఇలా ముఖ్యంగా రైతులు, విద్యుత్ గృహ వినియోగదారులకు సంబంధించి కొన్ని ముఖ్యమైన సూచనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. అలాగే ప్రతి ఇంటిలో అనవసరంగా విద్యుత్ వినియోగం చేయరాదని బయటకు వెళ్లే సమయాల్లో ఇంట్లోని టీవీ ఏసి తదితర విద్యుత్ వినియోగ పరికరాలు ఆఫ్ చేస్తే వినియోగం తగ్గుతుందని అన్నారు. విద్యుత్ వినియోగం పొదుపు చేస్తే ఉత్పత్తి కంటే ఎక్కువ లాభాలు ఉంటాయని అన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ఇతర అవసరాలకు విద్యుత్ కు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 0028, 1912 లలో సంప్రదిస్తే సేవలు అందిస్తారని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగము పొదుపు, భద్రత వారోత్సవాలపై తెలంగాణ సాంస్కృతిక సారథులు సామాజిక మాధ్యమాలు కరపత్రాలు గోడ పత్రికలు మినీ బుక్ లెట్స్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, సూపర్డెంట్ ఇంజనీర్ వేణుమాధవ్, ఏడీఈలు, అసిస్టెంట్ ఇంజనీర్స్, సంబంధించిన సిబ్బంది ఉన్నారు.

# పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

◆ **కార్యదర్శుల సమ్మెకు బిజెపి సంఘీభావం**

**ధర్మపురి మే 02 (ప్రజామంటలు):** డిగ్రీ అర్హత పెట్టి నోటిఫికేషన్ విడుదల చేసి నెగటివ్ మార్కులతో నిర్వహించిన పోటీ పరీక్షలో విజయం సాధించిన వారిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించి నాలుగు సంవత్సరాల పాటు కాంట్రాక్టు పద్ధతిలో దేశాభివృద్ధికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీలకు కార్యదర్శులుగా సేవలందించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని బిజెపి ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సంఘీభావం




తెలియజేశి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసిన క్షేత్రస్థాయి సహాయకులను రాష్ట్ర ప్రభుత్వం తొలగించడం వల్ల అట్టి విధులను కూడా గ్రామ పంచాయతీ కార్యదర్శులు అదనంగా నిర్వర్తించారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఇంటికో ఉద్యోగం అన్న కేసీఆర్ ఉన్న ఉద్యోగాలు తొలగిస్తూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల సంఖ్య కంటే అదనంగా భర్తీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం నిర్వహించిన పల్లె ప్రగతి, గ్రామజ్యోతి, నర్సరీల పెంపకము, వైకుంఠధామము, డంపింగ్ యార్డుల నిర్మాణం వంటి విషయాలలో ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వానికి సహకరించారని అన్నారు. లాక్ డౌన్ సమయంలో కూడా పంచాయతీ కార్యదర్శులు తమ ప్రాణాలను పణంగా పెట్టి గ్రామాల్లో పారిశుద్ధ్యము, ఇంటింటా సర్వే చేయడం లాంటి సేవలు అందించారని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కాంట్రాక్ట్ అనే పదము తనకు నచ్చదని అధికారంలోకి రాగానే కాంట్రాక్టు ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని మాట ఇచ్చి మోసం చేస్తున్నారని అందుకే తెలంగాణ ప్రజలు కేసీఆర్ కు కాంట్రాక్టు పద్ధతిలో ఐదు సంవత్సరాల కాల పరిమితానికి అధికారం ఇచ్చారని వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఐదు సంవత్సరాల కాలం పూర్తి అవుతున్నందున కేసీఆర్ కు ఇచ్చిన అధికారాన్ని ప్రజలు రద్దు చేయనున్నారని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల విషయంలో తమ మద్దతు అన్నివేళలా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పట్టణ అధ్యక్షులు సంగెపు గంగారాం, బెజ్జారపు లవన్ కుమార్, దళితమోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బండారు లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, నలుమసు వైకుంఠం, గాజు భాస్కర్, పోగుల గుండయ్య, కస్తూరి రాజన్న, కాశెట్టి హరీష్, ఆనందాసు నవీన్, బాకీ అనిల్, ఆప్పం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంటల సాగుదారుల కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని

# రైతు భీమాను అమలు చేయాలి

**ఎల్కతుర్తి మే 02 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చంద్రరావు డిమాండ్ చేశారు. ఈరోజు ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఆవుల ఐలమ్మ మహిళా రైతు కుటుంబాన్ని తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి వర్గం పరామర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్ రావు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు పెట్టుబడి సహాయం అందించే రైతుబంధు పథకాన్ని రైతు బీమా పథకాలను అమలు చేస్తున్నామని ఇది రైతాంగానికి ఎంతో మేలు చేకూరుస్తుందని మహోతంగా ప్రచారం చేస్తున్నారు వాస్తవాన్ని పరిశీలించినప్పుడు పథకాలు మంచి అయినప్పటికీ రైతాంగానికి లాభాలే



చేకూర్చినట్లయితే రైతు ఆత్మహత్యలు ఎందుకు ఆగడం లేదో ఈ ప్రభుత్వం గుర్తించాలి క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు ఎంత భూమి ఉన్నప్పటికీ రైతులందరికీ రైతుబంధు అమలు చేయడం వల్ల సన్న చిన్న కారు రైతులకన్నా ధనిక రైతులే వ్యవసాయం చేయకపోయినప్పటికీ భూమి కలిగి ఉన్నంత మాత్రాన రైతుబంధు ఇవ్వడంతో అధిక లబ్ధి పొందుతున్నట్లు ధ్రువపడుతున్నది. చిన్న సన్నకారు రైతులకు పరిమితంగా చేయాలనుకున్నప్పుడు రెండు పంటలు పండే భూములు పది ఎకరాలు ఒక పంట పండే భూమి 15 ఎకరాలు ఉన్న రైతులకు రైతుబంధును పరిమితం చేస్తూ పంటకు పదివేల రూపాయలు పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు భూమి తన పేరుతో కలిగి ఉండి పట్టా పాస్బుక్ ఉన్న రైతులకు మాత్రమే 58 సంవత్సరాల లోపు వాళ్లకు మాత్రమే రైతు బీమా అమలు చేయడం వల్ల రైతు కుటుంబంలో పిల్లలు కానివ్వండి 60 ఏళ్లు దాటిన వృద్ధులు కానీయండి వివిధ కారణాలవల్ల మరణించినప్పుడు ఈ రైతు బీమా వర్తించకుండా పోయి ఆ కుటుంబం బజారు పాలు కావడం జరుగుతున్నది అందుకని సాగుదారుల కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని వయసుతో సంబంధం లేకుండా వ్యవసాయ పనులు చేస్తున్న ఎవరు చనిపోయిన రైతు బీమా వర్తించే విధంగా నౌన్స్ రూపొందించి అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తుంది ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు ఉంచే మరో డిమాండ్ ఏమిటంటే భారతదేశానికి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని దిక్సూచిగా ఉంచాలని కెసిఆర్ అభిప్రాయమే నిజమైతే సాగుకు ముందు భూమిని సేద్యము చేస్తున్న నుండి మొదలుకుంటే విత్తనము సస్యరక్షణ చర్యలు సాగునీరు పెట్టుబడి సహాయము పంట అమ్మకం వరకు అన్ని పనులను కలిపి తెలంగాణ రాష్ట్రానికి నూతన వ్యవసాయ విధానాన్ని రూపకల్పన చేసి రైతుకు ఆర్థిక భరోసాని ఇవ్వగలిగే విధంగా నూతన విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ పరామర్శించిన బృందంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ నాయకులు రాకేష్ పెద్దరాజు మహేష్ రాజు ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బ తిన్న పంటలను పరిశీలన

◆ **రైతులను ఆదుకుంటాం**

**కోరుట్ల రూరల్ మే 02 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గం లోని యూసుఫ్ నగర్, ఐలాపూర్, ధర్మారం, వెంపేట్ గ్రామాలలో అకాల వర్షాలతో దెబ్బ తిన్న పంటలను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు డా. కల్వకుంట్ల సంజయ్ కుమార్ పార్టీ నాయకులతో కలిసి వివిధ గ్రామాలలో దెబ్బ తిన్న పంటలను పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు అడిగి తెలుకొన్నారు. రైతులు అధైర్య పడొద్దని కేసీర్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని. తప్పనిసరిగా రైతులను ప్రభుత్వం ఆదుకోంటుందని వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, సర్పంచులు పాల్గొన్నారు.



# ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

**రైతులు అధైర్య పడవద్దు**

**జనగామ మే 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా దేవరుప్పల మండలం, సింగరాజు పల్లి, నవాబుపేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....



అకాల వర్షాల కారణంగా తడిసిన ప్రతి గింజను ప్రభుత్వ సూచనల మేరకు కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడవద్దని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన దాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత కేంద్రాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం అధికంగా ఉన్నచోట రెండు కాంటాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మళ్లీ అకాల వర్షాలు వచ్చే నేపథ్యంలో కేంద్రాలలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సంబంధిత చర్యలు రైతులు తీసుకునేలా అధికారులు తెలియపరచాలన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర, శ్రీ సీతా రామచంద్ర స్వామి ప్రతిష్ఠా మహోత్సవం

**జనగామ మే 02 (ప్రజామంటలు):** జనగామలోని వైశ్య భవన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించుకున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర, శ్రీ సీతా రామచంద్ర స్వామి ప్రతిష్ఠా మహోత్సవ సందర్భంగా ఆరవ రోజున 108 మంది దంపతులతో ప్రత్యేక కలశములతో మూర్తులకు విశేష అభిషేకములు, అలంకారం, పూజా కార్యక్రమాలు శయనాధివాసము, ఫల పుష్ప ఆదివాసములు, హోమములు ఎంతో



వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీమతి పోకల జమున లింగయ్య , ట్రస్ట్ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, కార్యదర్శి బుద్ధ రమేష్, కోశాధికారి రామిని రాజేశ్వర్ లతో పాటు జైన రమేష్, బిజ్జాల నవీన్, తడకమళ్ళ నరసింహ రావు, పుల్లూరి శ్రీనివాస్, పజ్జూరి జయాహరి, లక్ష్మి నరసయ్య,కోకల మల్లేశం, సరాబు వీరన్న,తోడుపునూరి ప్రసాద్, గందె వేణు, యాంసాని శ్రీనివాస్, కాచం సురేష్, మంచన హరీష్ పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు, రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన రైతులు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ లకు ఫిర్యాదులు చేయవచ్చని తద్వారా వెంటనే ఇబ్బందులను తొలగించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్. డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి రామిరెడ్డి, డిసిఎస్ఓ రోజా రాణి, దేవా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేటి రాష్ట్ర వ్యాప్త జూడాల సమ్మె వాయిదా

### త్వరలోనే డిమాండ్లను నెరవేరుస్తామన్న మంత్రి హరీష్ రావు

**సికింద్రాబాద్ మే 02 (ప్రజామంటలు):** తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన జూడాల సమ్మెను



తాత్కలికంగా వాయిదా వేసినట్లు జూడా గాంధీ మెడికల్ కాలేజీ యూనిట్ ప్రెసిడెంట్ డాక్టర్ సి. కరిష్మి తెలిపారు. ఇంటర్న్ లు, పీజీలు, సూపర్ స్పెషాలిటీ రెసిడెంట్స్ లకు చెందిన 15 శాతం స్టైఫండ్ పెంపుకు సంబందించిన ఫైల్ సీఎం పేషీలో ఉందని, త్వరలోనే ఆమోదం పొందుతుందని హెల్త్ మినిస్టర్ టి. హరీష్ రావు తమకు హమీనిచ్చారని ఆమె తెలిపారు. అలాగే మార్చి, ఏప్రిల్ నెలలకు పెండింగ్ లో ఉన్న స్టైఫండ్ లను తొందరలోనే ఇస్తామన్నారని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణను పరిగణలోనికి తీసుకొని జూడా సమ్మెను వాయిదా వేయాలని నిర్ణయించామన్నారు. హెల్త్ మినిస్టర్ హరీష్ రావును తనతో పాటు టీ జూడా ప్రెసిడెంట్ డాక్టర్ కౌశిక్, టీ జూడా జనరల్ సెక్రటరీ డా. అఖిల్ లు కలిశామని డా. కరిష్మి తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

### ఆర్థిక సహాయం అందచేసిన మంజులా రెడ్డి

**హుస్నాబాద్ మే 02 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల సుమలత అనారోగ్య



సమస్యలతో భాద భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకి 5000/- రూపాయలు సహాయం అందచేశారు. కష్టాల్లో సహాయం అందించిన మంజులరెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట మంజులక్క యువసేన అధ్యక్షులు ఇట్టబోయిన రమేష్ యాదవ్, పొన్నాల అశోక్, అంబేద్కర్ యూత్ సభ్యులు ఎనగందుల అనిల్, ఎనగందుల సతీష్, తగరపు నవీన్, అందె రమేష్, ఎనగందుల కొమురవ్వ తదితరులున్నారు.

## శరవేగంగా ఎన్టీఆర్ 30 చిత్రీకరణ

### ఎన్టీఆర్ బర్త్డే రోజు ఫస్ట్ లుక్ వచ్చేలా ప్లాన్

కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ 30 చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. రామోజీ ఫిల్మ్‌సిటీలో ఇటీవల ప్రారంభమైన పోరాట సన్నివేశాలు పూర్తి కావొచ్చాయి. తదుపరి షెడ్యూల్‌కు దర్శకుడు ప్లాన్ చేస్తున్నారు. అయితే రాబోతున్న ఎన్టీఆర్ పుట్టినరోజు సందడిని అభిమానులు ఇప్పటి నుంచే మొదలుపెట్టారు. ఈ నెల 20న తారక్ పుట్టిన రోజున వచ్చే అప్‌డేట్‌ల కోసం ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్నారు. ఆ అప్‌డేట్‌లతో సోషల్ మీడియా మార్మోగిపోయేలా ప్లాన్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడానికి కొన్ని టార్గెట్లు పెట్టుకున్నారు. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్‌తో ఫ్యాన్స్ సర్‌ప్రైజ్ ఇవ్వనున్నారని తెలిసింది. దీంతో అభిమానుల ఆనందానికి హద్దు లేకుండా పోయింది. ఈ మేరకు ట్విట్టర్‌లో ఫ్యాన్స్ పేజ్‌లు క్యాంపెయిన్ ప్రారంభించాయి. ఎనీఆర్30, తదుపరి చిత్రాల అనౌన్స్‌మెంట్ ఏది వచ్చినా టా÷–గ్గ్÷ట్ నంబర్‌తో ట్రెండ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. ఇదే అభిమానుల టా÷–గ్గ్÷ట్. దీని కంటే సంఖ్య పెరగాలే కానీ తగ్గకూడదు అంటూ ట్వీట్లు చేస్తున్నారు. ఇదే మన టార్గెట్. అందరూ అన్ని సోషల్ మీడియా ఎ÷–లాట్‌ఫామ్స్‌లోనూ స్ప్రెడ్ చేయండి. అభిమానులు అందరినీ ట్విట్టర్‌లోకి లాగండి. ఎన్టీవోడి సంభవం, సంబరం అంటే ఏంటో చూస్తారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. అభిమానులు ట్వీట్‌లతో చేస్తున్న ఈ సందడి ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 5న విడుదల కానుంది. జాన్వీకపూర్ ఈ చిత్రంతో తెలుగుతెరకు పరిచయమవు తున్నారు. కొరటాల – తారక్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది. ఇందులో సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.



# పేపర్ ప్రజంటేషన్‌లో గాంధీ కాలేజీ మెడికల్ స్టూడెంట్ కు ప్రైజ్

**సికింద్రాబాద్ మే 02 (ప్రజామంటలు):** గాంధీ మెడికల్ కాలేజీ పీజీ డాక్టర్ సుమిత్ కుమార్ సుమన్ పేపర్ ప్రజంటేషన్ విభాగంలో నేషనల్ లేవల్ లో థర్డ్ ప్రైజ్ సాధించి తన ప్రతిభా చాటాడు. ఇండియన్ న్యూరోగ్యాస్ట్రోఎంట్రాలజీ అండ్ మోటిలిటీ అసోషియేషన్ ఆరవ నేషనల్ కాంగ్రెస్ సెమినార్ సిటీలోని ఓ హోటల్‌లో ఇటీవల జరిగింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 500 మంది వైద్యనిపుణులు హాజరై మెడికల్ స్టూడెంట్స్ కు పలు కాంపీటీషన్స్ నిర్వహించారు. పోస్టర్ ప్రజంటేషన్ విభాగంలో దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలలకు చెందిన 37 మంది పోటీ పడగా, గాంధీ మెడికల్ కాలేజీ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ చదువుతున్న జూనియర్ డాక్టర్ సుమిత్‌కుమార్ సుమన్ 'హై రిజల్యూషన్ మోనోమెట్రీ ఇన్ పేషెంట్ విత్ హిస్టరీ ఆఫ్ క్యాస్టిక్ ఇంజ్యూరీ' టాపిక్ పై సమర్పించిన పోస్టర్‌కు థర్డ్ ప్రైజ్ లభించింది. అవార్డుతోపాటు సర్టిఫికెట్, రూ.5 వేల నగదు కన్సోలేషన్ బహుమతి అందించారు. యాసిడ్ వంటి ప్రమాదకరమైన రసాయనాలు తాగిన బాధితులు అస్వస్థత నుంచి కోలుకున్న తర్వాత గుండెల్లో వచ్చే నొప్పికి గల కారణాలను విశ్లేషిస్తు పేపర్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన డాక్టర్ సుమిత్‌ను గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు, గ్యాస్ట్రోఎంట్రాలజీ హెచ్.వో.డీ ప్రొఫెసర్ శ్రవణ్‌కుమార్ అభినందించారు. ఇలాంటి కాంపీటీషన్లు వైద్య విద్యార్థుల్లో



అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలుగులోకి తెస్తాయని వారు పేర్కొన్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు, అవగాహన సదస్సు

◆ నిరుపేదల ఇంటిలో సరైన వైరింగ్ లేక ప్రమాదాలు

**గొల్లపల్లి మే 02 (ప్రజామంటలు):** గొల్లపల్లి సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు సెక్షన్ లలో రైతులు, విద్యుత్ వినియగదారులు విద్యుత్ సిబ్బందితో విద్యుత్ ప్రమాదాల నివారణ అవగాహన సదస్సు గొల్లపల్లి మండల కేంద్రము లోని రైతువేదిక లో డిఈ రాజీ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఈ మాట్లాడుతూ.... విద్యుత్ సిబ్బంది పని చేసేప్పుడు ఏకాగ్రతతో ఉండాలని, విద్యుత్ కి రోజు రోజుకీ పెరుగు తున్న ప్రాముఖ్యత దృష్ట్యా భద్రతకు రాజీపడకుండా వినియోగ దారులకు సేవలందించాలని, విద్యుత్ ప్రమాదాల ఎక్కువగా బలవుతున్నది నిరుపేద కుటుంబానికి చెందిన వారే నని, ఇంటిలో సరైన వైరింగ్ లేక, ఇంటికి దండాలు జిఏ వైర్ తో కట్టి తడి బట్టలు ఆరవేయడం వల్ల, ఎక్కువగా నిర్లక్ష్యంతో జరుగుతున్నాయన్నారు. అలాగే రైతులు మోటార్లకు సరైన ఎర్తింగ్ ఏర్పరుచు కోవాలన్నారు. ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్ పోతే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించవలెను. అంతే కానీ రైతులు ఎలాంటి ఫ్యూజ్ వేయకూడదని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల లైన్ లు తెగిపోవడం, పోల్స్ విరగడం వంటివి జరగవచ్చు కాబట్టి తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సిబ్బంది లైన్ లలో మరమ్మతులు చేసేప్పుడు 'ఎర్త్ రాడ్'



తప్పకుండా వాడాలని, లైన్స్ మరియు ట్రాన్స్ఫార్మర్ లను క్రమం తప్పకుండా మైంటనన్స్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిపఈ వరుణ్ కుమార్, ఏఈ లు, సబ్ ఇంజనీర్లు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల దృష్టి కోణంలో సినిమాలు రావాలి

### గాడి తప్పితే ఫ్లాప్‌తో పాటు నష్టాలు తప్పవు

### అఖిల్ ఏజెంట్ వైఫల్యంపై పలు విమర్శలు

సినిమా మేకింగ్ అనేది ఎప్పటికైనా రిస్క్‌తో కూడుకున్న వ్యవహారమే. ఎందుకంటే.. ఆడియన్స్ ఎ సినిమాని ఎలా రిసీవ్ చేసుకుంటారు అనేది ఎవరు చెప్పలేరు. కానీ.. సినిమా కోసం మేకర్స్ పడే కష్టంలో మాత్రం ఏ తేడా ఉండదు. ఇండస్ట్రిలో ఏ ప్రొడ్యూసర్ అయినా ప్రేక్షకులకు మంచి సినిమాను అందించాలనే ఉద్దేశంతోనే మొదలుపెడతాడు. కానీ కొన్నిసార్లు ఆ ప్రయత్నం బెడిసికోటవచ్చు. అందుకే.. సినిమాకి ఎలాంటి రిజల్ట్ వచ్చినా మేకర్స్ సేఫ్ అయ్యేలా ప్లాన్ చేసుకోవాలి. ఎలాంటి ఎ÷–లాన్ లేకుండా ఎడాపెడా డబ్బులు పెట్టేసి తీరా సినిమా ఫ్లాప్ అయ్యాక లబోదిబోమంటున్నారు కొంతమంది. సరిగ్గా ఇలాంటి పరిస్థితే ఏజెంట్ మేకర్స్ కి ఎదురైంది. అక్కినేని అఖిల్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ డిజాస్టర్ గా నిలిచింది. ఏప్రిల్ 28న ప్రేక్షకుల ముందుకి వచ్చిన ఈ మూవీకి మినిమమ్ కలెక్షన్స్ కూడా రాలేదు. దీంతో.. ప్రొడ్యూసర్ కి భారీ నష్టాలు వచ్చాయి. రీసెంట్ గా ఏజెంట్ మూవీ ఎ÷–లాప్ పై ఒక నోట్ కూడా రిలీజ్ చేశాడు. ÷ల్యూర్ కి కారణం.. సరైన ఎ÷–లాన్ లేకపోవడమే అని, బౌండెడ్ స్క్రిప్ట్ లేకుండా షూటింగ్ కి వెళ్ళడం కూడా మరో కారణం అని చెప్పుకొచ్చాడు. ఇక ఇదే విషయాన్ని మెగాస్టార్ చిరంజీవి ముందే చెప్పాడు కదా అని ఆయన గతంలో మాట్లాడిన వీడియోని షేర్ చేస్తున్నారు. 'సినిమా అనేది దర్శకుడి ఆలోచన అయినా దానికి నిర్మాత ఎంతో శ్రమ పడి డబ్బు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. కాబట్టి సినిమా విషయంలో నిర్లక్ష్యం అసలు పనికిరాదని అన్నారు. అంతేకాదు సినిమా సెట్స్ లో షూటింగ్ లొకేషన్స్ లో మార్పులు చేర్పులు అనేవి సినిమా రిజల్ట్ ని డిసైడ్ చేస్తాయని.. సెట్స్



మీదకు వెళ్లే ముందే పకడ్బందీగా స్క్రిప్ట్ మొత్తం రాసుకోవాలని అన్నారు. అయితే చిరు మాటలను అప్పుడు ట్రోల్ చేసిన కొందరు ఏజెంట్ విషయంలో జరిగినది చూసి బాస్ అప్పుడు చెప్పింది ఇదే కదా అని కామెంట్స్ చేస్తున్నారు.

# టార్చర్ భరించలేక ఐస్ బాత్ టబ్‌లో సమంత

సమంత ఇటీవలే శాకుంతలం సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ భారీ బడ్జెట్ తో గుణశేఖర్ స్వీయ దర్శకత్వంలో ఆ సినిమాను నిర్మించాడు. శాకుంతలం సినిమా షూటింగ్ సమయంలో మరియు ప్రమోషన్ సమయంలో సమంత చాలానే కష్టపడింది. తనవంతు పూర్తి ఎఫర్ట్ ను పెట్టడం జరిగింది. కానీ శాకుంతలం సినిమా నిరాశ పర్చింది. శాకుంతలం సినిమా ఫెయిల్యూర్ ను తల్చుకుని బాధపడకుండా సమంత అప్పుడే మరో ప్రాజెక్ట్ తో బిజీ అయ్యింది. ప్రస్తుతం హిందీ సిరీస్ సిటాడెల్ యాక్షన్ సిరీస్ లో నటిస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఆ సిరీస్ యాక్షన్ సన్నివేశాలతో సమంత ఒల్లు గుల్ల అవుతున్నట్లుగా ఆమె సన్నిహితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆమధ్య సమంత తన చేతులకు అయిన గాయాలను చూపిస్తూ ఒక ఫోటోను షేర్ చేసిన విషయం తెల్సిందే. ఇప్పుడు యాక్షన్ సన్నివేశాలతో టార్చర్ అవ్వడంతో ఇలా ఐస్ బాత్ టబ్ లో రిలాక్స్ అవుతున్నట్లుగా పేర్కొంది. ఒల్లు నొప్పులు మరియు గాయాల నుండి ఉపశమనం కోసం సమంత ఇలా చేస్తుంది. సమంత పై యాక్షన్ సన్నివేశాలను అంతకు మించి అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. రాజ్ అండ్ డీకే లు ఈ సిరీస్ ను రూపొందిస్తున్నారు. ది ఫ్యామిలీ మాన్ సిరీస్ తో మంచి పాపులారిటీని హిందీలో తెచ్చుకున్న సమంత ఇప్పుడు ఈ సిరీస్ తో వారికి మరింత చేరువ అయ్యే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. మరో వైపు సమంత తెలుగు లో విజయ్ దేవరకొండ హీరోగా శివ నిర్వాన దర్శకత్వంలో రూపొందుతున్న ఖుషి సినిమా లో కూడా నటిస్తోంది. సిటాడెల్ షెడ్యూల్ పూర్తి అయిన వెంటనే సమంత ఖుషి సినిమా చిత్రీకరణ లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. తెలుగు మరియు తమిళంలో కొన్ని సినిమాల చర్చలు జరుగుతున్నాయి.. త్వరలోనే హిందీలో ఒక సినిమాకు కమిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# మహిళల వస్త్రధారణ చాలా ముఖ్యం

### వారి గౌరవానికి భంగం వాటిల్లరాదన్న సల్మాన్

మహిళల శరీరం, వస్త్రాధారణ గురించి బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్‌ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన పని చేసే సెట్‌లో మహిళ వస్త్రాధారణ విషయంలో ఆయన కొన్ని నియమాలు పెట్టిన సంగతి తెలిసిందే. 'తన షూటింగ్ సెట్‌లో మహిళల వస్త్రాధారణ కరెక్ట్‌గా ఉండాలని, వీ నెక్ దుస్తులు ధరించ రాదని సల్మాన్ నియమం పెట్టారు. దానిపై ఇటీవల టెలికాస్ట్ అయిన 'ఆప్ కీ అదాలత్' టీవీ షోలో వ్యాఖ్యాత రజత్ శర్మ సల్మాన్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. మీ సినిమా సెట్‌లో మహిళల దుస్తుల విషయంలో నియమం పెట్టే మీరు.. సినిమాల్లో మాత్రం చొక్కా విప్పి నటించడం ఏ లెక్కన చూడాలి' అని అడిగారు. దీనిపై సల్మాన్ స్పందిస్తూ.. ఇందులో ద్వంద్వ ప్రమాణాలు లేవు. అది షూటింగ్ జరుగుతున్న ప్పుడు మాత్రమే! నా దృష్టిలో మహిళల శరీరం చాలా విలువైనది. దానిని ఎంత ఎక్కువగా దుస్తులతో సంరక్షిస్తే అంత మంచిది. ఇది మహిళల గురించి చెబుతున్న మాట కాదు. మన తల్లి, భార్య, అక్కా చెల్లెళ్లులాంటి మహిళలను వక్రబుద్ధితో చూసే కొందరి గురించి చెబుతున్న మాట. మహిళలు అవమానానికి గురి కాకూడదని నేను కోరుకుంటాను అని అన్నారు. ఇదే విషయంపై సల్మాన్‌తో కలిసి 'కిసీ కా భాయ్.. కిసీ కా జాన్'లో నటించిన నటి పాలక్ తివారీ కూడా మాట్లాడారు. 'సల్మాన్ తన సినిమా సెట్లో మహిళలందరూ సంప్రదాయంగా ఉండాలని కోరుకుంటారు. వి నెక్‌తో కాకుండా మెడ వరకూ నిండుగా ఉండేలా ఆయన చూస్తారు' అని చెప్పిన సంగతి తెలిసిందే!



# కేరళ స్టోరీ చిత్రం విడుదలపై నీటినీడలు

### చిత్రంపై పెల్లుబుకుతున్న విమర్శలు

కేరళలో తప్పిపోయిన 32 వేల మంది యువతులు ఏమయ్యారు, ఎక్కడున్నారనే ఇతివృత్తంతో రూపుదిద్దుకొన్న 'ద కేరళ స్టోరీ' చిత్రం విడుదలపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నెల 5న ఈ సినిమా విడుదల కావాలి. అయితే ఇటీవల వదిలిన ఈ చిత్రం ట్రైలర్ చూసి పలు వర్గాలు, రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం మొదలైంది. కేరళలో తప్పిపోయిన నలుగురు అమాయకపు యువతులు మతం మార్చుకుని, ఐసిస్ ఆధ్వర్యంలో ఉగ్రవాదులు మారినట్లు ఈ ట్రైలర్‌లో చూపించడం వివాదానికి కారణమైంది. ఈ సినిమా కేరళలో విడుదల చేయకుండా నిషేదించాలనే డిమాండ్ మొదలైంది. కనపించకుండా పోయిన 32 వేల మంది యువతులు మతం మార్చుకుని ఉగ్రవాదులుగా పని చేస్తున్నారని ట్రైలర్‌లో చూపించడంతో కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళను ప్రపంచం ముందు అవమానించాలనే ఉద్దేశంతో ఈ సినిమా తీశారనీ, లవ్ జిహాదీ తమ రాష్ట్రంలో లేనే లేదని ఆయన స్పష్టం చేశారు. 2 వేల మంది కాదు కనీసం 32 మంది అయినా ఇలా మతం మార్చుకున్నారని ఆధారాలతో నిరూపిస్తే రూ. 11 లక్షలు ఇస్తానని కేరళ న్యాయవాది, నటుడు సి. షుక్కు ప్రకటించారు. 'ఇది మా కేరళ కథ కాదు.. బహుశా మీ కేరళ స్టోరీ ఏమో' అంటూ ఎద్దేవా చేశారు కాంగ్రెస్ ఎంపీ శశీధరూర్ ఈ వివాదంపై దర్శకుడు సుదీప్తో సేన్ స్పందిస్తూ 'కేరళలో కొన్ని నెలలు ఉండి రీసెర్చి చేసిన తర్వాత , బాధిత కుటుంబాలతో మాట్లాడిన తర్వాత తీసిన సినిమా ఇది' అని చెప్పారు. 'కేరళ గురించి వ్యతిరేకంగా తీసిన సినిమా కాదిది. అలాగే ఉగ్రవాదులను టా÷–గ్గ్÷ట్ చేస్తూ చిత్రం తీశామే తప్ప ముస్లీముల గురించి కాదు. ముఖ్యమంత్రిగారూ ఒకసారి మా సినిమా చూడండి. మీకు నచ్చని అంశాలు ఉంటే అప్పుడు చర్చిద్దాం' అని నిర్మాత విపుల్ షా చెప్పారు. అదా శర్మ 'ద కేరళ స్టోరీ' లో హీరోయిన్‌గా నటించారు.

# ఆదిపురుష్ ప్రమోషన్స్‌పై దృష్టి

### 9న తిరుపతిలో పెద్ద ఎత్తున ప్రీ రిలీజ్ ఈవెంట్

మరో నెలన్నర రోజుల్లో ఆదిపురుష్ విడుదల కానుంది. నిన్న, మొన్నటి వరకు సినిమాపై పెద్దగా అంచనాల్లేవు కానీ, గత రెండు వారాల నుంచి చిత్రబృందం రిలీజ్ చేసిన పోస్టర్‌లు, లిరికల్ సాంగ్ ఎక్కడలేని హైప్ తీసుకొచ్చింది. అంతేకాకుండా ఇటీవలే రిలీజైన అప్‌డేట్ టీజర్ కూడా కాస్త బెటర్‌గానే అనిపించింది. వీఎఫ్ఎక్స్‌లో చాలా వరకు మార్పులు చేసినట్లు



కనిపించింది. ఆ స్థాయిలో సినిమా ఉంటే రికార్డులు ఖాయమని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఆదిపురుష్ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్‌లు స్టార్ట్ చేసింది. ప్రమోషన్‌లో భాగంగా మే 9న ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను తిరుపతిలో పెద్ద ఎత్తున జరుపుతున్నట్లు సమాచారం. ఇక అదే రోజున ట్రైలర్ కూడా రానున్నట్లు తెలుస్తుంది.సినిమాకు నెల రోజుల ముందే ప్రీ రిలీజ్ ఈవెంట్, ట్రైలర్ రిలీజ్ అంటే.. సినిమా విడుదల సమయానికి భారీ హైప్ ఉంటుందా అని పలువురు ప్రభాస్ ఫ్యాన్స్ అభిప్రాయ పడుతున్నారు. ఎంత ప్రెస్‌మీట్‌లు, ఇంటర్వ్యూలు చేసిన ఒక్క ట్రైలర్ చాలు సినిమా ఎక్స్‌పెక్టేషన్స్ పెంచడానికి. అలాంటి ట్రైలర్‌ను నెల రోజుల ముందే రిలీజ్ చేయడం కాస్త రిస్క్ ఏమో అని అంటున్నారు. రామయణం ఇతిహాసం నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు ఓం రౌత్ దర్శకత్వం వహించాడు. ప్రభాస్ రాముడి పాత్ర పోషించగా.. కృతిసనన్ సీత పాత్రలో కనిపించనుంది. ఇక బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ రావణాసురుడి పాత్ర పోషిస్తున్నాడు. టీ సిరీస్, రెట్రో్గ÷ల్స్ సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించాయి. ఇక ఈ సినిమా రిలీజ్‌కు మూడు రోజుల ముందే న్యూయార్క్‌లో జరిగే ట్రిబెకా ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమా మూడు రోజుల పాటు ప్రదర్శితం కానుంది. కాగా తొలిరోజుకు సంబంధించిన టిక్కెట్‌లు ఇప్పటికే అమ్ముడు పోయాయట.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com